

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 04, జూన్ 2025 | 16 పేజీలు


## భూ భారతి చట్టంతోనే భూ సమస్యల పరిష్కారం

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



16లో

## కోట్లల్లో టోకరా పెట్టిన జ్యూయలరీ షాప్ యజమాని

- లబోదిబో మంటున్న బాధితులు
- ఆస్తులను విక్రయించి ఉడాయించిన వ్యాపారి
- న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన

16లో




# భూ సమస్యలపై రైతుల అర్జీలు

## తొలిరోజు 153 ధరఖాస్తులు

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*

భూభారతి చట్టం అమలులో భాగంగా రైతుల నుండి విజ్ఞాపనలు తీసుకునేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు మండలంలో మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నిర్ణయించిన



ప్రకారం మండలంలోని భూపతిపేట, ఊట్ల గ్రామాలలో తొలిరోజు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూపతిపేట రైతువేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని ఆధ్వర్యంలో రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. మొత్తం రెండు కౌంటర్ల ద్వారా ఈ గ్రామం పరిధిలో రైతుల నుండి 129 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఊట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ కోమల ఆధ్వర్యంలో రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. పలు సమస్యలకు సంబంధించి ఇక్కడ 24 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. మొత్తంగా మండలంలో తొలిరోజు రెవెన్యూ సదస్సుల్లో 153 ధరఖాస్తులు అందాయని అందులో 76 ధరఖాస్తులు అసైండ్ భూముల సమస్యలకు సంబంధించినవే ఉన్నాయని తహసిల్దార్ నాగభవాని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోట పోలీసుల బందోబస్తు కూడా ఏర్పాటు చేసారు.

# వారం రోజులుగా రోడ్డు పైనే అన్‌లోడింగ్‌లో జాప్యం

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*

కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యం బస్తాలను గోదాముల దగ్గర దిగుమతి చేయడంలో జాప్యం చోటు చేసుకుంటున్న సంఘటన మండలంలో జరిగింది. ఫలితంగా ధాన్యం లోడ్‌తో వచ్చిన లారీలో రోజుల తరబడిగా రోడ్డుపైనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి లారీలలో తరలిస్తున్న ధాన్యాన్ని అందుకు కేటాయించిన మిల్లులకు తరలించే ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇందులో




భాగంగా మండలంలోని భూపతిపేట సమీపంలో ఉన్న రైసుమిల్లు గోదాముకు కేటాయించిన ధాన్యం అన్‌లోడింగ్ కొరకు వారం రోజులుగా వేచి ఉన్న పరిస్థితి నెలకొంది. తొర్రూరు పరిసర ప్రాంతాల నుండి ధాన్యం లోడ్‌తో వచ్చిన లారీలలో బస్తాలను వెంటనే అన్‌లోడ్ చేయని కారణంగా లారీలను రోడ్డుపైనే నిలిపి ఉంచారు. ఈ విషయం మంగళవారం 'ప్రభాతవార్త' దృష్టికి రాగా వారం రోజులుగా అన్‌లోడింగ్ కొరకు వేచి ఉన్నట్లు లారీ డ్రైవర్ల ద్వారా తెలిసిందే. ఆ సమయంలో నాలుగు లారీలు లోడ్‌తో రోడ్డుపై ఉన్నాయి. ఈ విషయాన్ని వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో వారు గోదాం నిర్వాహకులతో మాట్లాడారు. అప్పటికే ఒక లారీలో ధాన్యాన్ని అన్‌లోడ్ చేయిస్తున్న నిర్వాహకులు మంగళవారం ఏ రాత్రి సమయం వరకైనా వెయిటింగ్‌లో ఉన్న లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయిస్తామని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*

మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన యువకుడు చెల్పూరి హరీష్ కుటుంబ సభ్యులను పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి పరామర్శించారు. కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులను, సోదరుడిని ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తనవంతు సాయంగా రూ.5వేలు అందజేసారు. ఆయన వెంట కృష్ణనాయక్ పాల్గొన్నారు.



# విద్యార్థుల క్షేత్ర సందర్శన

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*

మండలంలోని పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు మంగళవారం క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు గోపినాథ్ తెలిపారు. వేసవి సెలవులు అయినప్పటికీ విద్యార్థులకు ప్రత్యక్ష వికాసాన్ని అందించే లక్ష్యంతో



గూడూరు మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వారిని తీసుకువెళ్లి అక్కడ నిర్వహించే కార్యకలాపాల గురించి వివరించి అవగాహన కలిగించినట్లు తెలిపారు. అయితే విద్యార్థులతో పాటు గ్రామానికి చెందిన కొంతమంది యువతీయుకులను కూడా క్షేత్ర సందర్శనలో భాగస్వాములను చేసినట్లు ఆయన తెలిపారు. తద్వారా వారిలో కూడా విషయ పరిజ్ఞానం పెంచేందుకు ఇది దోహదపడుతుందనే ఆలోచనతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. క్షేత్ర సందర్శనలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి, బ్యాంకులు, మీసేవా కేంద్రాలు, పోలీస్‌స్టేషన్‌లకు విద్యార్థులను, యువతీయువకులను తన స్వంత ప్రయాణ ఖర్చులతో తీసుకువెళ్లినట్లు గోపనాథ్ తెలిపారు. ఆసుపత్రుల్లో రోగులకు అందే సేవల గురించి, 108 ఉపయోగం గురించి, మీ సేవల ద్వారా సర్టిఫికెట్లు పొందే విధానం గురించి, ప్రజల రక్షణ కొరకు అమలులో ఉన్న చట్టాల గురించి ఈ క్షేత్ర సందర్శనలో వారికి అవగాహన కలిగించినట్లు తెలిపారు.

# వ్యవసాయరంగం పట్ల వివక్ష విడనాడాలి

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*

ఎక్కువశాతం పేద వర్గాలే ఆధారపడి ఉన్న వ్యవసాయరంగం పట్ల పాలక ప్రభుత్వాలు వివక్షను విడనాడాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బండారు ఐలయ్య అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టాలని, ఈ సీజన్‌లో రైతులకు ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని




డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయరంగం రోజురోజుకు సంక్షభంలో కూరుకుపోతున్నదన్నారు. దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల సంఖ్య నాలుగు లక్షలకు చేరుకుందన్నారు. దేశంలో వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్న వారిలో 87శాతం మంది దారిద్ర్యంలో మగ్గుతున్నారని, ఈ దుస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అసవరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ నాయకులు గజ్జి లింగన్న, కొట్టెం అచ్చన్న, అడ్డూరి వెంకన్న, కొటెం సమ్మన్న, వజ్జన్న, లక్ష్మయ్య, సునిల్, ఎల్లయ్య, సాంబయ్య, శ్రీను పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్సిసి విభాగాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలని ఆమె అన్నారు. సమాజంలో మొక్కలు నాటే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు ఎన్సిసి విద్యార్థులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# రైతులకు ఉచిత విత్తనాల పంపిణీ

*గంగారం జూన్ 03 ప్రభాతవా*

గ్తంగారం మండల పరిధిలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తంవిత్తనం



కొద్దీ పంట అనే కార్యక్రమంలో, ఎ ఓ వేణు యాదవ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడివెంకటేశ్వర్లు పాల్గొని మంగళవారం గంగారం రైతు వేదికలో రైతులకు,వరి డబ్ల్యూ జి ఎల్,4412461355,పెసర ఎమ్ జిజి 385 విత్తనాల రకాలను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలను వాడి మోసపోవద్దు అని నాణ్యమైన విత్తనాలను వాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ,ఎ ఈ ఓ,లు కిషోర్,ధరనిష్,సంతోష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

*గంగారం జూన్ 03 ప్రభాతవా*

గ్తంగారం మండలంలోని కోమాట్లాగూడెం గ్రామంలో గంగారం మండల



బీఆర్ ఎస్ అధ్యక్షుడు ఇ ర్ప సూరయ్య ఆధ్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్బంగా మండల కమిటీ సభ్యులతో కేకు కాట్ చేసి హరీష్ రావు కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నెరుగొమ్ముల రవీందర్,మదరపు సతీష్,గోగ్గేలా లక్ష్మయ్య, నర్సింహారావు,తల్లా కుమార్,ఈసం నరేష్, దుర్గం నారాయణ,సోషల్ మీడియా ఇంచార్జి జనగం రవి,పాల్గొన్నారు

## పంటల సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

*నెక్కొండ, జూన్ 3, ప్రభాతవార్త*

వానాకాలంలో రైతులు పంట వేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా.పి.రత్నకుమార్ అన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో నెక్కొండ మండలం చంద్రుగొండ,



బంజారుపల్లి, నెక్కొండ నందు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనె గింజలు పంటలు అయినా వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, కుసుమలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని రైతులను వివరించారు. అదేవిధంగా నర్సంపేట అడిషనల్ డైరెక్టర్ అగ్రికల్చర్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాదులు వచ్చే అవకాశం కొంత మేర తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి నాగరాజు, పశువైద్యాధికారి డా.డి.మమత, భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా.పి.రత్నకుమార్, డా.కే.బి శ్రీధర్, డా.జి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

*దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త*

రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని శాస్త్రవేత్త డా.సంధ్యకిషోర్ అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ తరుపున సమావేశం జరిగింది. ముందుగా నాణ్యమైన విత్తనాలు కంది, వరి పంటల విత్తనాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు విత్తనశుద్ది చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకు కశాయాలతో పంటలపై పిచికారి చేసే మేలైన పంటలు వస్తాయన్నారు. రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే నాణ్యమైన పంటలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్కట్ హింగ్యె రామారావు, రైతులు బుచ్చయ్య, రవి, బాబు, కుమారస్వామి, ఎఇవోలు హనుమంతు, రాజేష్, వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు పిహెచ్ సిలో 24 గంటల వైద్య సేవలు

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని అప్గ్రేడ్ చేస్తూ 24 గంటల మెరుగైన వైద్య సేవలు అందించుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పిహెచ్సిలో వైద్య సేవలు అందించడంలో ఒక నర్సును కేటాయించడంతో పాటు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తూ రో గులకు అందుబాటులో ఉండను న్నట్లు తెలిపారు.

## మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్

### ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

*ఐనవోలు,జూన్03,ప్రభాతవార్త*

మాట ఇస్తే మడమ తిప్పని చరిత్ర కాంగ్రెస్ పార్టీదాని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు.మం గళవారం మండల కేంద్రంలోని డ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎంపీడీ వో రఘుపతి రెడ్డి అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పం పిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు హా జరై టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీం దర్ రావుతో కలిసి 475 మందికి గాను 336 మంది లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్ము ప్ర జల హక్కని ఇందిరమ్మ ఇండ్ల విష యంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే కటకటాలకు పంపిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది లోపే 60 వేల పైచిలుకు ఉద్యోగా లు ఇచ్చిన ఘనత ప్రభుత్వానికి



దక్కిందన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ ని బంధనల మేరకే నిర్మించుకోవాలని ఏవైనా సందేహాల నివృత్తి కోసం పంచాయతీ కార్యదర్శులు అందు బాటులో ఉంటారన్నారు.మహిళా సంఘంలో సభ్యులై ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి వివో,శ్రీనిధి,మండల సమైక్య నుండి లక్ష వరకు లోన్ ఇవ్వనున్నట్లు చెప్పారు.400 నుండి 600 స్క్వేర్ ఫీట్ లోపే ఇల్లును నిర్మించుకోవాలని సూచించారు.ఇసుక ఉచితం కాగా రవాణా ఖర్చు మాత్రం లబ్ధిదారులు భరించుకోవా లని అందుకు కార్యదర్శులతో పా టు సంబంధిత అధికారుల సహకా రం తీసుకోవాలన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులతో పాటు స బ్సిడీ వ్యవసాయ వరి విత్తనాలను పంపిణీ చేశారు.ముందుగా పున్నే లు గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ప్రావిణ్య హాజరై అవగాహన కల్పించారు.రైతుల నుండి దరఖా స్తులు స్వీకరించిన అనంతరం ఫీల్డ్ మీదికి అధికారులు వచ్చి సమస్య లను పరిష్కరిస్తారని రైతులకు తెలియజేశారు.అలాగే రేషన్ షాప్ ను సందర్శించి పరిశీలించారు.గూడు కోసం మహిళా కంటతడి... జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వెళ్ళామని ఇందిరమ్మ ఇండ్ల లిస్టు లో పేరు ఉందని చెప్పి చివరికి లిస్టు నుండి తమ పేరును తొలగించారని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన తు ల్ల రజిత కంటతడి పెట్టుకుంది.ఓ పక్క ఇండ్ల మంజూరు పత్రా లను ఎమ్మెల్యే పంపిణీ చేస్తుండగా మరో పక్క అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకుండా భూములు,ఇండ్లు ఉ న్న వారికే ఇచ్చారని కొందరు కాం గ్రెస్ నాయకులను నిలదీశారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో విద్యా లత,హౌసింగ్ పిడి సిద్ధార్థ నాయక్,తాసిల్దార్ విక్రమ్ కుమార్,ఏవో సు నీల్,అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

## ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ కండక్టర్ నియామకాలు నిలిపివేసిన యాజమాన్యం

*జూన్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో కండక్టర్ల కొరత ఉండటంతో అవుట్సోర్సింగ్ పద్ధతిన కండక్టర్ నియమాకాలు చేపట్టాలని అన్ని రీజియన్ల మేనేజర్లకు బస్సు భవన్ నుండి ఆదేశాలు జారీ చేసింది. రీజినల్ మేనేజర్లు ఔట్సోర్సింగ్ పద్ధతిన కండక్టర్ నియమాకాలకు కాంట్రాక్టర్ ల నుండి టెండర్ పిలవగా కాంట్రాక్టర్లు సిద్ధమయ్యారు. ఈ పద్ధతిన కాంట్రాక్టర్లు యాజమాన్యానికి రెండు లక్షల డిపాజిట్ చేయవలసి ఉండగా అట్టి డబ్బులను కండక్టర్ పోస్టుల కోసం వచ్చే నిరుద్యోగుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు దండుకోవడానికి కాంట్రాక్టర్లు సిద్ధపడ్డారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ కార్మిక సంఘాలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి ఔట్సోర్సింగ్ పద్ధతిన కండక్టర్ నియామకాలు రద్దుచేసి వెంటనే పర్మినెంట్ కండక్టర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇయ్యాలని ఒత్తిడి చేయడంతో కార్మిక సంఘాల ఒత్తిడికి తలొగ్గి ఔట్సోర్సింగ్ పద్ధతిన కండక్టర్ నియమాకాలు రద్దు చేస్తున్నట్లు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. యాజమాన్య నిర్ణయంపై కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## నేరాలు-దారుణాలు

## పాకాలవాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*

మండలంలోని కొల్లాపురం శివారు గంగదేవితండా సమీపంలోని పాకాలవాగులో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం



సాయంత్రం కనుగొన్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. వాగువైపు వెళ్లిన ఆ ప్రాంతవాసులు వాగులో కనిపించిన వ్యక్తి మృతదేహం గురించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి వాగులో ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోయి ఉన్న పరిస్థితిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ మృతదేహం వాగులో ఎక్కడి నుండైనా కొట్టుకొని వచ్చి ఉంటుందని ఆ ప్రాంతవాసులు భావిస్తున్నారు. మృతదేహంపై గోధుమ రంగు టీషర్టు, నల్లరంగు ప్యాంటు ఉందని తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

*గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త*



మండలంలోని లక్ష్మీపురం శివారు కర్రెతండాలోని కెనాల్ సమీపంలో భూక్యా తావుర్యా అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. మేత కోసమని కెనాల్ వైపు వెళ్లిన దుక్కిటెద్దు ఆ ప్రాంతంలో ఉన్న ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. దుకిటెద్దు మృతి వల్ల రూ.90వేలు రైతుకు నష్టం జరిగినట్లు తెలిపారు.

## రాజనీతిశాస్త్ర విభాగంలో పరిశోధన పద్ధతులపై అవగాహన తరగతులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*




కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగంలో బుధవారం నుండి వారం రోజులపాటు ఈనెల 4నుండి 10వరకు ఉదయం 9:30నుండి 1:00వరకు పరిశోధన పద్ధతులపై అవగాహన తరగతులకు సంబంధించిన బ్రోచర్‌ను విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ జి.కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజులు ఆవిష్కరించారు. మొదటిరోజు తరగతులను కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్‌లు ప్రారంభిస్తారని తెలిపారు. యూనివర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్‌లతో తరగతులు బోధించబడతాయి. కాబట్టి సామాజిక శాస్త్రాల పరిశోధకులు, విద్యార్థులు వీటని సద్వినియోగ పరచుకోవాలని వారు కోరారు.




# భూ భారతి సహాయక కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో సిబ్బంది పని తీరును, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు భూ సంబంధిత సమస్యలు వేగంగా పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు కీలక పాత్ర




పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను సమయానికి పరిశీలించి, సంబంధిత తహసీల్దార్‌కు సిఫారసు చేసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిష్పక్షపాతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కేంద్రంలో నమోదు అయిన ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిని కలెక్టర్ పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేసి వచ్చిన దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదులు చేయాలని స్పష్టం చేశారు. కార్యాలయ పని వేళల్లో ప్రజలు సహాయక కేంద్రాన్ని సందర్శించి సలహాలు, సూచనలు పొందాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్లు హరిహర, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**-వ్యవసాయ శాఖ జిల్లా టెక్నికల్ ఏడిఏ బాపురావు**

**-కాటారం రైతువేదికలో రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ**

కాటారం, జూన్ 3, ప్రభాతవార్త



కాటారం రైతువేదికలో వ్యవసాయ శాఖ జిల్లా టెక్నికల్ ఏడిఏ బాపురావు, మహదేవపూర్ ఏడిఏ కె.శ్రీపాల్, వరంగల్ రిసర్చ్‌స్టేషన్ సైంటిస్ట్ వై.ప్రశాంత్, ప్లాంట్ బ్రీడర్ డిపార్ట్‌మెంట్ వారి చేతుల మీదుగా వరంగల్ ఆర్ఏఆర్ఎస్ రిలీసీడ్ వెరైటీస్ అయిన వరిలో డబ్ల్యుజిఎల్-962(60సంచులు), మదిర పెసర(ఎంజిజి-385) 30సంచులను కాటారం మండల పరిధిలో గల 30రెవెన్యూ గ్రామాలకు 3కిట్‌ల చొప్పున రైతులకు 'నాణ్యమైన విత్తనము-రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేయడం జరిగిందని కాటారం మండల వ్యవసాయాధికారిణి పూర్ణిమ మంగళవారం తెలిపారు. మండల ఉద్యానవన అధికారిణి వై.మణి, ఏఈఓ అస్మాతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**-కనుకునూర్ గ్రామ అధ్యక్షురాలుగా పోడెం బుచ్చక్క**

మహాముత్తారం, జూన్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత్ ఆధ్వర్యంలో కనుకునూర్ గ్రామ మహిళా కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షురాలుగా పోడెం బుచ్చక్క, ఉపాధ్యక్షురాలుగా రేగా సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా చాట్ల సరోజన, కోశాధికారిగా చీడెం జ్యోతి, కార్యదర్శిగా ఆరాకాల సుజాత, అధికార ప్రతినిధిగా మాడెం లక్ష్మిని ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా బంధం స్వరూప, కాక శోభారాణి, చేర్ప కళ, దూలం శ్రీదేవిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న దంతేవాడ ఎమ్మెల్యే

కాళేశ్వరం, జూన్ 3,ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఛత్తీస్ ఘడ్ దంతేవాడ ఎమ్మెల్యే చైత్రం అటమి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ అర్చకులు వారికి రాజగోపురం నుండి మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు శుభానంద అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు వారి వెంట కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, అర్చకులు దేవస్థానం సిబ్బంది ఉన్నారు

## ఆసుపత్రి మార్చురిలో గుర్తు తెలియని మృతదేహం

మహదేవపూర్, జూన్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని సామాజిక వైద్యశాల మార్చురిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని ఉంచినట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. మహదేవపూర్ బస్టాండ్ సమీపంలోని బస్ షెల్టర్‌లో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయినట్లు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 60నుండి 65సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. మృతుడి శరీరంపై నీలి, తెలుపు రంగు గల నిలువు గీతలు గల ఫుల్ షర్టు, గంధం కలర్ లుంగీ ఉన్నట్లు తెలిపారు. మృతుడి మృతదేహం ప్రస్తుతం మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో ఉన్నట్లు తెలిపారు. మృతదేహానికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్, సెల్ : 8712658116, 8712658138 నెంబర్ల ద్వారా సంప్రదించ వచ్చని తెలిపారు.

## ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎస్‌సివిటి విధానంలో 2005ఆగష్టు అడ్మిషన్ల కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో ఏటిసిలలో అర్హులైన విద్యార్థి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని భూపాలపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎల్.జుమ్లా నాయక్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశం పొందగోరు అభ్యర్థి పదవ తరగతి పాసై ఉండి 14సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమయొక్క ఒర్జినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తుతో పొందుపరుచ వలసి ఉంటుందన్నారు. దరఖాస్తు చేయు అభ్యర్థుల యొక్క మొబైల్ నెంబర్ ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయబడుతుందన్నారు. అభ్యర్థి యొక్క సీట్ అలాట్మెంట్, కాలేజి వివరాలు రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కి మేసేజ్ రూపంలో వస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఈనెల 21వరకు గడువు ఉందన్నారు. కావున అర్హులైన సంబంధిత విద్యార్థి అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ జుమ్లా నాయక్ కోరారు.

## ప్రారంభమైన భూ భారతి రెవెన్యూ సదస్సులు

**-బయ్యారం 185, ఆదివారంపేట 34దరఖాస్తులు స్వీకరణ**

కాటారం, జూన్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం కాటారం మండలంలో ప్రారంభమయ్యాయి. బయ్యారం, ఆదివారం పేట గ్రామాల్లోని గ్రామ పంచాయతీ



కార్యాలయాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన లభించింది. ఉదయం నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించిన సదస్సులో బయ్యారం నుండి 185, ఆదివారంపేట నుండి 34 దరఖాస్తులు రాగా మొదటి రోజు రెండు రెవెన్యూ గ్రామాలను కలిపి మొత్తం 219దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహశీల్దార్ నాగరాజు వెల్లడించారు. భూ భారతి సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## భూ సంబంధిత సమస్యల పరిష్కారానికే సదస్సులు

**-కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

**-బయ్యారం, ఆదివారంపేట సదస్సుల తనిఖీ**

కాటారం, జూన్ 3, ప్రభాతవార్త



భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించడం జరిగిందని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని బయ్యారం, ఆదివారంపేట గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. కాగా సదస్సులు నిర్వహిస్తుండగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సదస్సుల వద్దకు వెళ్లి రైతులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల యొక్క భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించి సంఖ్య నమోదును ఇచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వారివెంట తహశీల్దార్ నాగరాజు, నాయబ్ తహశీల్దార్ రామ్ మోహన్, గిర్దావర్ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన బడితల రాజయ్య

మల్హర్ రావు, జూన్ 3, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీకి సిఆర్ఆర్ నిధుల నుండి 8 లక్షల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కు రుద్రారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, చంద్రగిరి అశోక్, దుదిల్ల సత్తయ్య, అంబటి చంద్రమోహన్ టేకమ్ బుచ్చయ్య మూడెత్తుల రమేష్ గాదె గట్టయ్య కళ్లెం కిట్టయ్య లేల్ల లక్ష్మణ్ కంబాల రాయమల్లు కంబాల శంకర్ కొమ్మెర రమేష మందన వీరయ్య మంతెన సూర్య కిరణ్ పోల్ తిరుపతి కాంగ్రెస్ మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

జూన్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు మంగళవారం రోజున గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాగా ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్లు మర్రి యాదవ్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెన్నంటి నడిచిన నిజమైన, నికార్సైన గులాబీ సైనికుడు హరీష్ రావు అని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కి వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావు అని కొనియాడారు. భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక, కష్టకాలంలో నిలుస్తూ.. ప్రజల తరపున పోరాడుతున్న యోధుడు హరీష్ రావు అని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, 10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల, ఆర్థిక మంత్రిగా వారు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్ తో పాటు హరీష్ రావు శ్రమ, కృషి మరువలేనిదని అన్నారు. హరీష్ రావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ ని చేయడంలో హరీష్ రావు నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. అనంతరం గులాబీ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, నయీమొద్దీన్, నార్లగిరి రమేష్, సల్వాజి రవీందర్ రావు, బుద్దె వెంకన్న, దూలం వెంకన్న, విజయ్ కుమర్, డివిజన్ అధ్యక్షులు ఖలీల్, కోటిలింగం, కనకరాజు, నాయకులు గబ్బెట శ్రీనివాస్, ఇస్మాయిల్, తస్లిమా, సంపతి రఘు, పెద్ది రాజు, యువరాజ్, రాజ్ కుమర్, రుద్రోజు సంపత్, దేవమ్మ, శ్రీజా నాయక్, దశరథం, సర్దార్, విద్యార్థి నాయకులు అరూరి రంజిత్, పబ్బోజు శ్రీకాంత్ చారి, బైరపాక ప్రశాంత్, వీరస్వామి, పస్తం అనిల్ కుమార్, మంద సృజన్, తదితరులు పాల్గొన్నారు.



## బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారుడు మహమ్మద్ నాసిర్ మృతి

### బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు తీరని లోటు

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ బొక్కల గడ్డకు చెందిన బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారులు మహమ్మద్ నాసిర్ (80) అనారోగ్యంతో సోమవారం రోజు సాయంత్రం హైదరాబాదులో మృతి చెందారు మంగళవారం రోజు వారి భౌతికకాయాన్ని బొక్కలగడ్డకు తరలించారు. హనుమకొండ బొక్కలగడ్డ కు చెందిన నాసిర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో అత్యంత ప్రతిభావంతుడుగా గుర్తింపు పొంది అనేక టోర్నమెంట్లో విజయం సాధించి తనదైన ముద్రను వేసుకున్నారు హనుమకొండ జె ఎన్ ఎస్ గ్రౌండ్స్ లో క్రీడాకారులకు మెలకువలు నేర్పుతూ ఎందరో క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తూ జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేశారు వారి మృతి పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన సీనియర్ క్రీడాకారులు కొమరారెడ్డి రవీంద్రరావు ప్రసాద్ రావు ఎర్రగట్టు స్వామి తిరుపతిరెడ్డి కొమురయ్య చిరంజీవి సతీష్ శ్రీనివాస్ తో పాటు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్

జూన్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్ ను నియమించి నట్లు తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో బొచ్చు చందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామి కి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోనల్ పాల్గొన్నారు.




## ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా కె ఎం సి విద్యార్థుల సైకిల్ ర్యాలీ

జూన్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

జూన్ 3న మంగళవారం ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజ్ (కె ఎం సి) విద్యార్థులు సైకిల్ ర్యాలీను నిర్వహించారు. ఈ ర్యాలీ కాకతీయ మెడికల్ కాలేజ్ నుండి సికేఎం గ్రౌండ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం – శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మరియు పర్యావరణ హిత రవాణా ప్రాముఖ్యతను ప్రజల్లో చాటడం. విద్యార్థులు "ఆరోగ్యమైన జీవనశైలి కోసం ప్రతి రోజు కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలి" అనే సందేశాన్ని బలంగా ఇచ్చారు. సైక్లింగ్ లాంటి సాధారణ శారీరక కార్యకలాపాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించి, ఇలాంటి ఆరోగ్య ప్రోత్సాహక కార్యక్రమాలలో మరింత మంది పాల్గొనాలనే సూచన చేశారు.






## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం.

### పరకాల ఆర్డీవో కె.నారాయణ.

శాయంపేట,జూన్ 3, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కారం జరుగుతాయని పరకాల ఆర్డిఓ కె నారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పత్తిపాక గ్రామంలో భూ భారతి




రెవెన్యూ సదస్సును శాయంపేట ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఆర్డీవో నారాయణ హాజరై రెవిన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే నేరుగా రెవెన్యూ సదస్సులో అర్జీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా 153 మంది రైతుల అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. రైతులు యొక్క సమస్యలను పరిశీలించి అర్జీలకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్ఐ రమేష్, ఆర్ ఐ రమేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

ఐనవోలు,ప్రభాతవార్తా

బోవు వర్షాకాల వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆశా వర్కర్లకు దిశ నిర్దేశం చేశారు. మంగళవారంఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని సందర్శించి హాజర్ రిజిస్టర్ పరి శీలించారు. ముందుగా ఆశ దినో త్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త దంపతులకు తాత్కాలిక కు టుంబ నియంత్రణ పద్ధతులు, సు రక్షి త గర్భస్రావం గురించి తెలియ జేయాలన్నారు. రాబోయే వర్షాకాల వ్యాధులపై దోమలు, ఈగలు కలు షిత నీరు ,కలుషిత ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. దోమలు పుట్టకుండా, కు ట్టకుండా ప్రతి మంగళవారం ,శుక్రవారం.. డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. సురక్షి తమైన సాధారణ ప్రసూతి సేవలు అందిం చాలని గవర్నమెంట్ ఆసుపత్రి సా ధారణ ప్రసవాలను ప్రోత్స హిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, పల్లె దవాఖాన వైద్యాధికారులు డాక్టర్ సరిత, డాక్టర్ పర్వీన్, శ్రీ విజయలక్ష్మి శ్రీ గారు, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్లు సరి త ,రోజా ,సుజాత, మమత హెల్త్ సూపర్వైజర్లు రమాదేవి,శ్రీనివా స్ ,మార్గరెట్ ఫార్మసీ ఆఫీసర్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ స్వరూప రాణి శ్రీధర్ ,హెల్త్ అసిస్టెంట్లు కృష్ణమూర్తి, సతీష్ చారి ,నవీన్ ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు



# మేడారం మహా జాతరకు శాశ్వత పనులు చేపట్టాలి

అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి .

భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :** వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షేడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశంఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు. భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్క ఆశయానికి తూట్లు పొడుస్తున్న కాంట్రాక్టర్ ?

ఓపెన్ జిమ్ లను అధ్వానంగా బిగిస్తున్న కాంట్రాక్టర్

బిగించిన నాలుగు రోజులకే ఊడిపోయిన వైనం సమాచారం

అందించినా పట్టించుకోని కాంట్రాక్టర్

ములుగు, జూన్ 3, ప్రభాత వార్త ములుగు జిల్లాలో యువత శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని లక్ష్యంతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క జిల్లాలోని వివిధ మండలాలలో కొన్ని గ్రామాలకు ఓపెన్ జిమ్ లు కేటాయించింది. మంత్రి సీతక్క ఆశయాలకు కాంట్రాక్టర్ తూట్లు పొడుస్తున్నాడు. ములుగు జిల్లా లో వివిధ మండలాలలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాల యువతి యువకులకు సౌకర్యం కల్పించేందుకుగాను మంత్రి సీతక్క సంకల్పించింది. ఒక్కొక్క జిమ్ముకు సుమారు నాలుగు లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలలో నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లాలో జిల్లా కేంద్రంతో పాటు మల్లంపల్లి, వెంకటాపూర్, ఎటురునాగారం, తాడువాయి తదితర మండలాలలో ఓపెన్ జిమ్ములు మంజూరు కాగా, టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా వాటిని ఏర్పాటు చేస్తున్నారు. ఓపెన్ జిమ్ పరికరాలను అమర్చేటప్పుడు, నిబంధనలు పాటించి వాటిని పకడ్బందీగా ఏర్పాటు చేయాల్సిన సదరు కాంట్రాక్టర్ అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని యువత ఆరోపిస్తున్నారు. ములుగు జిల్లాలోని ఓ మండలంలోనీ మేజర్ గ్రామపంచాయతీ లో నిర్మించిన ఓపెన్ జిమ్ కొద్ది రోజులకే లుకలుకలు ప్రారంభమై నిరుపయోగంగా మారాయి. తమ గ్రామానికి ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి గ్రామానికి ఓపెన్ జిమ్ మంజూరు చేశారు. దీనితో కాంట్రాక్టర్ మెటీరియల్ కలెక్ట్ చేసుకుని, తమ సిబ్బందిని పంపించి ఆ గ్రామంలోని ఓ పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ నిర్మాణం చేపట్టారు. అయితే పునాదులు సరిగా తీయకపోవడం, ఫ్లాట్ ఫామ్ ఏర్పాటు చేయకపోవడం, కాంక్రీట్ ఇసుక, సిమెంట్ బలంగా వేయకపోవడంతో వేసిన మూడు రోజులకే అవి లుకలుకలు ఏర్పడి, వ్యాయామం చేసేందుకు వచ్చే యువతకు ఇబ్బందిగా మారాయి. స్థానికంగా ఉన్న నాయకులు తాము ఏ లక్ష్యంతో సీతక్కను కోరి జిమ్ తీసుకొచ్చామో కాంట్రాక్టర్ కారణంగా ఆ లక్ష్యం నెరవేరడం లేదని ఆవేదన చెందుతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితి ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన కొన్ని జిమ్ములకు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. బలమైన పునాదులు వేయడంలో కాంట్రాక్టర్ నిరక్ష్యంల్ల వహించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ స్పందించి, ఓపెన్ జిమ్ ల కు, ఫ్లాట్ ఫామ్ నిర్మించి, పరికరాలను కదలకుండా బలంగా నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.








## ఆదివాసీల ఉపాధికి గండి

ఆదివాసీ సంక్షేమ పరిషత్

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలో ఇసుక ర్యాపుల్లో గిరిజనుల ఉపాధికి భారీ గండి పడు తోందని ఆదివాసీ సంక్షేమపరిషత్ నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివాసీ సంక్షేమపరిషత్ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడారు. గిరిజనుల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలో దళారీ వ్యవస్థ ఎక్కువ అయ్యిందన్నారు. ఇసుక క్వారీలు నిబంధనలకు విరుద్ధంగా జరుగు తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.రాత్రి పగలు తేడా లేకుండా జేసిబి,టిప్పర్లతో డంపింగ్ యార్డుకు ఇసుక తరలిస్తున్నారన్నారు.ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు.పెసా చట్ట ప్రకారం గ్రామ సభలు నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యా రన్నారు.ఆదివాసీ గ్రామాల ఇసుక క్వారీలో చిచ్చు పెట్టి ఇసుక దళారీ వ్యవస్థ భారీగా దండుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి సతీస్, కృష్ణబాబు, రాంబాబు, కుర్షం శంకర్,తాటి నాగరాజు,బొగ్గుల సమ్మయ్య, సంజయ్, నవదీప్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం.

అల్ప సంఖ్యాక వర్గాల విదేశీ ఉన్నత విద్యకు వరం.

సిహెచ్.రవీందర్ రెడ్డి

జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలో "సి.ఎం.ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టోరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో చదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ కార్యాలయం ప్రకటన ద్వారా తెలియజేశారు.01జనవరి. 2025 నుండి 30. జూన్ 2025 కాలంలో (స్ప్రింగ్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు [illegible] వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెనని,ఆన్ లైన్ నందు సమర్పించిన ధరఖాస్తు,జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, ములుగు కార్యాలయములో సమర్పించాలని తెలిపారు. ధరఖాస్తులు ఆన్ లైన్ నందు తేదీ. 30062025 సా.5.00 గం. ల వరకు నమోదు చేసుకొనవలెనని సూచించారు.వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, ములుగు, రూం.నెం:6, సంక్షేమ భవన్, ములుగు నందు లేక చరవాణి నంబర్ 9989661146 ద్వారా సంప్రదించవచ్చునని సిహెచ్.రవీందర్ రెడ్డి జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## చిరుతపల్లి సమ్మక్క సారక్క జాతర విస్తరణ పనులు చేపట్టిన ఆలయ కమిటీ

నిర్వాహకులు చేలే ప్రసాద్

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** శతాబ్దాలుగా చిరుతపల్లి గ్రామం లో కొలువై ఉన్న సమ్మక్క సారలమ్మ వనదేవతలు సరైన ఆదరణ లేకపోవడం భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పూర్వం ఎంతో ప్రాచుర్యం పొందినప్పటికి కాలక్రమేణా మరుగున పడేదశకు చేరుకున్న నేపథ్యంలో చేలే ప్రసాద్ సారద్యం నూతనంగా ఏర్పడిన ఆలయ కమిటీ చొరవతో క్రమేణా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.చిరుతపల్లి సమ్మక్క సారక్క జాతర నుర్వాహణలో భాగంగా 5 వగొట్టు కు చెందిన వారిని జాతరలో భాగస్వామ్యం కోసం ప్రత్యేక కార్యాచరణ నిర్వహులు చే లే ప్రసాద్ చేపట్టారు.ఆదివాసీలు వారి ఇలావేల్పులను తెలుసు కోవడంలో మన సంప్రదాయాలు కపడుకోవడమే అన్నారు.చిరుతపల్లి లో నిర్వహించుకొనున్న సమ్మక్క సారక్క జాతర నిర్వహణలో భాగంగా సింగరేణి మండలం గుట్టకింద గుంపు,భూడిద గడ్డ 5 వ గట్టు చే లే వారితో సమన్వయ సమావేశం కానున్నట్లు తెలిపారు.



# నకిలీ విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం

నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా..

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** విత్తన ప్యాకెట్లపై ఎక్స్పైర్ డేటు, విత్తనాలు వాడవలసిన తుది తేదీ చూసుకొని కొనాలి.ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ శీశి గారి ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ములుగు జిల్లా పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవ హరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయం లో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి ములుగు పోలీస్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



## కాటాపురంలో భూభారతి సభ నిర్వహన

భూమస్యలపై రైతుల నుంచి 40 అర్జీలు,
డి,టి అద్వర్యంలో అదికారులు అర్జీలు స్వీకరణ .



**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 03)** మండలంలోని కాటాపురంలో భూబారతి సభను గ్రామపంచాయతీ అవరణలో నిర్వహించారు ఈసభకు ముఖ్య అతిథులుగా డి టి సురేష్ బాబుహజరయ్యారు పంచాయతీ ఆర్ ఐ సాంబయ్య అద్యక్షతన ఈసమావేశం జరిగింది. రెవిన్య సిబ్బంది అందరూ ఈసమావేశంలో పాల్గొని రైతులనుంచి వచ్చిన భూముల వివరాలను నమోదు చేశారు. వారసత్వం, కొనుగోలు,మిస్సింగు భూములు, పసుప కుంకుమల కింద తండ్రులు కూతుర్లకు ఇచ్చిన భూములు దరఖాస్తులు మొత్తానికి 40 మందిరైతులు భూసమస్యల కింద దరఖాస్తులను ఈరెవిన్యు భుషదస్సులో అర్జీలను సమర్పించారు. డి టి సురేష్ బాబు మాట్లాడుతూ రెవిన్యూ అదికారులపై పెట్టుకున్న భూసమస్య నమ్మకాన్ని వమ్ముచేయకుండ తొందరలోనే భూసమస్య పరిష్కరించుతామని రైతులకు తెలిపారు భూబారతిలో పెండింగులో ఉన్నటువంటి భూసమస్యలను వెంటనె పరిస్కరించి రైతులక అప్పగ్చడం జరుగుతుందన్నకరు. రైతులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా చూస్తామన్నారు రైతులు హాజరై తమ భూసమస్యలను పరిష్కరించుకునే విదంగా స్పందించి వచ్చినందుకు దన్యవాదాలు తెలిపారు .ఈకార్యక్రమంలో పంచాయతీ కకర్యదర్శి కోరం బాగ్యలక్ష్మీ,అదికారులు సీనియర్ అస్టెంటు, జూనియర్ అస్టెంట్ శెట్టిపెల్లి రామకృష్ణ, వి అర్ ఏ నాలి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ యాకూబ్ పాషా, ఎల్ రేణుక గ్రామపెద్దలు, రైతులు, తదితరులు హాజరయ్యారు.

## తాడ్వాయిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలి రండి

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ను సీతక్క ఆవిష్క రణ
జూన్ 11 న తాడ్వాయి లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట
.సభ ను విజయవంతం చేయండి.....
కాంగ్రేసు మండలకమిటి పిలుపు.

**తాడ్వాయిప్రభాతవార్త (జూన్ 03)** మండలకేంద్రంలో జరిగే అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపనకు తరలిరావాలని పిలుపు నిచ్చారు అంబేద్కర్ మండల కమిటీ ,,కాంగ్రేస్ మండలకమిటి పెద్ద ఎద్దున ఏర్పాట్లను చేస్తున్నారు. తాడ్వాయిలో అంబేద్కర్ విగ్రహప్రతిస్టాపన జిల్లాలోనె సంచలనం అయింది ఆహర్నిశలు కృషిచేసి అంబెద్కర్ కమిటినాయకులు కాంగ్రేసు కమిటి నాయకులు చేదోడు,వాదోడుగ నిలిచి పనులు చేయించారు జూన్ 11 న తాడ్వాయిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట పెద్దపండుగ వలెనె సభను నిర్వహిస్తున్నామన్నారు..మండలం పరిదిలోని అన్నివర్గాల ప్రజలు ఈసబకు



తరలిరావాలని కోరారు. జిల్లాకేంద్రంలో మంత్రిసీతక్కను కలిశారు మంత్రి సీతక్క అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట పోస్టర్ ను విడుదలచేశారు రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసి విగ్రహావిష్కరణ కు రాష్ట్ర మంత్రి సీతక్క నీ ఆహ్వానించిన తాడ్వాయి మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేమ్ లచ్చు పటేల్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిరీల వెంకన్న , యువజన నాయకులు కోరం నందు , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , యువజన కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షులు ధుబాసి సుధాకర్ , యూత్ కాంగ్రేస్ మేడారం అధ్యక్షు లు సిద్దబోయినా రానా రమేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

## ములుగు డిప్యూటీ సీఈఓ గా రాజు

ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :



ములుగు జడ్పీ డిప్యూటీ సీఈవోగా వెంకటాపూర్ ఎంపీడీవో రాజు కు ఇన్చార్జి అప్పగించారు. వెంకటాపూర్ మండల ఎంపీడీవో గా పని చేస్తున్న రాజుకు ఫుల్ ఎడిషన్ చార్జ్ అప్పగించారు. ఈ మేరకు ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులు.

రైతుల నుండి దరఖాస్తులు.

**ఏటూరునాగారం రూరల్,జూన్ 03, ప్రభాత వార్త :** మండల పరిధిలో గల రామన్న గూడెం మరియు కోయగూడ ఎల్లపూర్ రెవెన్యూ శివారులలో భూభారతి చట్టం, రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజల నుండి వివిధ సమస్యలపై రామన్నగూడెం రెవెన్యూ శివారులలో 60 దరఖాస్తులను మరియు కోయగూడ ఎల్లపూర్ రెవెన్యూ గ్రామ శివారులో 220 మొత్తం 280 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇట్టి సదస్సులకు తహశీల్దార్ జగదీశ్వర్ మరియు నాయబ్ తహశీల్దార్ రాహుల్ రెండు టీమ్ లకు అధ్యక్షత వహించి ఇట్టి సదస్సులను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల గిర్దవార్ సిహెచ్ కిరణ్ కుమార్, సీనియర్ సహాయకులు కె ధనలక్ష్మి, కార్యదర్శులు ఎం జ్యోతి, రెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## డిగ్రీ పాసైన గిరిజన విద్యార్థులు పోటీ పరీక్షల స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవ్వాలి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి.



**ఏటూరునాగారం రూరల్ జూన్ 03,ప్రభాతవార్త :** ఐటిడిఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పరిధిలోని డిగ్రీ పాసైన గిరిజన అభ్యర్థులను స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఎంపికైన ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక కై గ్రూప్స్, పోలీస్, బ్యాంకింగ్, రైల్వేస్, ఎస్ ఎస్ సి మరియు ఇతర ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన ఫౌండేషన్ శిక్షణ తరగతులను రెసిడెన్షియల్ పద్దతిలో ఉచిత కోచింగ్ ఇవ్వడంజరుగుతుంది.ఇందులో భాగంగా గతంలో ఎలాంటి శిక్షణ సౌకర్యం పొందని ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి స్క్రీనింగ్ పరీక్ష ఎంపిక కై [illegible] వెబ్సైట్ ద్వారా కోరబడుచున్నవి. ఇట్టి దరఖాస్తులను 10 062025 సాయంత్రం 5:00 గం. వరకు గడువు ఇవ్వనైనది. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో ఉచిత శిక్షణా తరగతులు అనుభవము కలిగిన నిష్ణాతులైన శిక్షకులచే శిక్షణ ఇవ్వబడును.అర్హత కలిగిన గిరిజన అభ్యర్థులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ ఏటూరునాగారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7569951515 మరియు 8328546015 నెంబర్లకు పని దినాలలో ఉదయం 10:30 గం. నుండి సాయంత్రం 5:00 గంటల లోపు సంప్రదించగలరు.

## రైతు వేదికలో "నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం" కార్యక్రమం.

*ఏటూరునాగారం రూరల్,జూన్ 03, ప్రభాత వార్త :*



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఖినాణ్యమైన విత్తనం రైతుకు నేస్తంఖి కార్యక్రమం ఏటూరునాగారం మండలంలోని రైతు వేదికలో నిర్వహిచారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ డా బి విద్యాదర్, డా జె కమలాకర్ మరియు మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణుగోపాల్ తో కలిసి రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి ప్రొఫెసర్ విద్యాధర్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాన్ని ఎవరి గ్రామాల్లో వారే పండించుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా రైతుకు సాగు ఖర్చు తగ్గడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలపై ఆధారపడడం తగ్గించుకోవచ్చని తెలియజేశారు.ఈ వరి వంగడం డబ్ల్యూ జి ఎల్ 962 యొక్క గుణ గుణాలను వివరిస్తూ, వరి సాగులో మెలకువలను తెలిపారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం లోని ప్రతి గ్రామంలో ఇద్దరేసి రైతులకు 10 కిలోల వరి విత్తన కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజ్ కుమార్, రాజు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు రైతులకు నేస్తాలు

నల్లబెల్లి, జూన్ 3, ప్రభాతవార్త



నాణ్యమైన విత్తనాలు సాగు చేసే రైతులకు నేస్తాలుగా మారి అధిక దిగుబడులు వస్తాయని ఆపరాల విభాగం ప్రాంతీయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్త ఎన్.సంధ్యాకిషోర్ పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించే కార్యక్రమం మండల వ్యవసాయాధికారి బి.రజిత అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాస్త్రవేత్త సంధ్యకిషోర్ మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం తరుపున నాణ్యమైన విత్తనాన్ని ప్రభుత్వం రైతు స్థాయిలో అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వరిలో సిద్ధి రకం 19మంది రైతులకు, కందిలో డబ్ల్యూఆర్‌జిఇ 121 (తెలంగాణ కందిక) అనే రకాన్ని అన్నదాతలకు అందజేయడం జరిగిందన్నారు. వరి తెలంగాణ సోనా అనే రకాన్ని జులై మాసంలో మాత్రమే విత్తుకోవాలని సూచించారు. మధ్యకాళిక, దీర్ఘకాలిక రకాలైన సిద్ధి సాంబమసురి వంటి రకాలను త్వరగా నార్లు పోసుకోవాలన్నారు. ఆరుతడిపంటలు పూర్తిగా భూమిలో తగు తేమ ఉన్నప్పుడు మాత్రమేవ విత్తుకోవాలని జులై 15 తర్వాత ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. ఆరుతడి పంటలైన పత్తి, కంది, విత్తేటప్పుడు బోదిసార్ల పద్ధతిలో విత్తుకోవాలని తొలి దశలో అధిక నీటి వలన మొక్కలు చనిపోకుండా విత్తుకోవాలన్నారు. అనంతరం రైతులకు సాగుపై పలు రకాల సూచనలతో కూడిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు కే.ఎల్‌శ్రీకాంత్, వి.అనూష, ఎన్.విశ్వభాను, ఆర్.శివకుమార్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

నల్లబెల్లి, జూన్ 3, ప్రభాతవార్త



గత 12 సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యశారదకు స్థానిక పోస్టాఫీస్ ద్వారా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మంగళవారం వినతిపత్రాన్ని పంపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీకాక పోవడం బాదాకరమని దీంతో అర్హులైన ఎస్సీ, ఎస్టీలు ఉపాధిని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే దృష్టిపెట్టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు పోస్టాఫీస్ ద్వారా వినతిపత్రాన్ని పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎస్ మండల బాధ్యులు పరికి రత్నం, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని శంకరంతండా గ్రామంలో మంజూరి అయిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంగళవారం ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్ధాల కల నెరవేరే సమయం వచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఇండ్ల మంజూరిని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇదే కాకుండా రానున్న రోజుల్లో పేద ప్రజల సంక్షేమానికి మరిన్ని పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, హౌజింగ్ ఏఈ భవ్య, పంచాయతీ కార్యదర్శి అరుణ, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భద్రునాయక్, హనుమనాయక్, సూర్యనాయక్, ప్రశాంత్ రమేష్, మురహరి శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సంఘాల పనితీరు పరిశీలన

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త

మండలంలో కొనసాగుతున్న స్నేహ బాలికల సంఘాల పనితీరును రాష్ట్ర ప్రాదేశిక బృందం పరిశీలించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జమున ఎగ్జిక్యూటివ్ సరిత, లింగయ్యగౌడ్, జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రేణుకదేవిలు మండలంలోని జల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంతో పాటు, మండలంలో స్నేహ సంఘాల ఏర్పాటు, నిర్వాహణ వంటి అనేక అంశాలపైన వారు ఆరా తీశారు. ముఖ్యంగా వీటి ద్వారా యువతులు, బాలికలు, తెలుసుకున్న అంశాలపైన ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహ సంఘాల పైలెట్ ప్రాజెక్టు వరంగల్‌కు అవకాశం వచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు మండల సంఘాలు పూర్తిగా వినియోగించుకుంటున్నాయన్నారు. నిరంతరం అప్రమత్తం అవుతూ ప్రతి విషయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలానే ఆదర్శంగా ఉంటూ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాణి, ఏపిఎం ముక్కెర ఈశ్వర్, సుధాకర్, అశోక్, సీసీలు మంజుల, అస్మ, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త



ఎన్నో యేండ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ, లింగాపురం గ్రామాల్లో మంగళవారం భూభారతి రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న తహసీల్దార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదన్నారు. భూ సమస్యలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసేందుకే తాము పనిచేస్తున్నామన్నారు. ఇందులో ఎలాంటి మధ్య దళారులను నమ్మకూడదన్నారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా అక్కల్‌చెడలో 32, లింగాపురంలో 36 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ రజిని, ఆర్‌ఐలు రశీద్, మమత, ఏఎస్‌వో రవళి, రెవిన్యూ సిబ్బంది, శివ, శోభ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగలను మరువలేము

దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మదిలో ఉంచుకుంటామని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి జె.సాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో మంగళవారం కుసుంబ లింగయ్య 54వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థూపానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం అనేక పోరాటాలను చేశారన్నారు. ఎంసిపిఐయు పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలన్నారు. నిరుపేదల కోసం ఒక లక్ష 67వేల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచబడిందన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు కుసుంబ బాబురావు, గటికె కోటేశ్వర్, మాజీ సర్పంచ్‌లు, మహ్మద్ హుస్సేన్, గీసపాక కొమురయ్య, చేరబోయిన చేరాలు, చందర్‌రావు, సుధాకర్, కోడెం అశోక్, శ్రీను, కుసుంబ లక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి డా.రాకేష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందజేవిధంగా చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు పోయి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు రాభోయే వర్షాకాలంలో సిబ్బంది గ్రామాల్లో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన పరిసరాల చుట్టు పగిలిన పెంకులు, టైరుముక్కలు, సీసాలు ఉంచుకోవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ సమావేశంలో డా. భరత్‌కుమార్, డా.పృథ్వీరాజ్, వనమాల, డా.దుర్గ, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, వనజ, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, చాణిక్య, హరికృష్ణ, ఏఎన్‌ఎమ్‌లు ప్రభావతి, రజిత, సరస్వతి, ఆశా కార్యకర్తలు, సునిత, సరళ, శారద విజయ, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి

నెక్కొండ, జూన్ 3, ప్రభాతవార్త



మండలం లోని రెడ్లవాడ, గొట్లకొం డ, మహబూబ్ నాయక్ తండా, పిట్టకాలబోడుతండ, గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రతి పేద వాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలను పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి సొంతింటి కళను నెరవేర్చడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు లావుడ్య తిరుమల్‌చౌహాన్, సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్, ఈదునూరి సాయి, కృష్ణ, దూదిమెట్ల కొమురయ్య, మహిపాల్‌రెడ్డి, మహబూబ్‌నాయక్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

## రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 3 ప్రభాతవార్త:*

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ ప్రభాకర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షి ంచి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఒకే ప్రాంతంలో ఐదు ప్రమాదాలు జరిగితే ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజు 70 ప్రమాదాలు 20 మరణాలు సంభవిస్తున్నాయని, దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రతపై పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఎన్సిసి వలె రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ఏర్పాటు చేయాలని, కొత్తగా నిర్మించదున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పనిసరిగా ఉండేలా చూడాలని రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మాదిరిగా ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ సిస్టం అమలు చేస్తూ ఏ ఎన్ పి ఆర్ కెమెరాల కొత్త సాఫ్ట్వేర్ ద్వారా వాహన నంబర్ ఆధారంగా వాహనం యొక్క పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ఏర్పాటుకు వెంటనే భూసేకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. హైదరాబాదులో ప్రమాదాల నివారణకు నిర్వహించే శిక్షణకు జిల్లా నుండి విద్యా వాలంటీర్లను పంపాలన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్, టెస్టింగ్ ట్రాకింగ్, వెహికల్ ట్రాకింగ్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాలను ఫిట్నెస్ను ప్రభుత్వం నిర్దేశించిన 30 పారామీటర్ తో చెక్ చేయాలన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి నెల సమీక్షలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 70 ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అందులో 60 జాతీయ రహదారి,10 ఇతర రోడ్డులుగా గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవగాహన కల్పించుట జిల్లాలో తొమ్మిది కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డీసీపీ ప్రభాకర్ మాట్లాడుతూ 246 ఏఎన్ పిఆర్ (ఆటోమేటిక్ నేమ్ ప్లేట్ రికగ్నైజేషన్)కెమెరాలను అమర్చి నిత్యం పర్యవేక్షి స్తూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, పట్టణంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలను తొలగించడం జరుగుతున్నదని అన్నారు. అంతకుముందు రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కౌసల్యదేవి జిల్లాల రవాణా శాఖ అధికారులు పురుషోత్తం, శోభన్ బాబు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎన్హెచ్ఎఐ టీం లీడర్ సంపత్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఐఐటి అడ్వాన్స్డ్ 2025 ఫలితాల్లో శివాని ప్రభంజనం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

సోమవారం ప్రకటించిన ఐఐటీ అడ్వాన్స్డ్ 2025 ఫలితాల్లో వరంగల్ కు చెందిన శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అత్యంత ర్యాంకులు సాధించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే




సాధ్యమని శివానే విద్యాసంస్థల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి అన్నారు. ఐఐటీ అడ్వాన్స్ 2025 ఫలితాలు సందర్భంగా హనుమకొండ భీమారంలోని శివాని జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాళ్లపల్లి స్వామి మాట్లాడారు. నేడు ప్రకటించిన జె ఇ ఇ ఫలితాల్లో బి అభినయ్ 98వ ర్యాంకు జి రమేష్ 536 ర్యాంకు జె సురేందర్ 548 ర్యాంకు జై తరుణ్ 632 ర్యాంకు సందీప్ 1756 ర్యాంకు జె యాకేష్ 1944 ర్యాంకు బి గణేష్ 2361 ర్యాంకు సాధించారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలను శివాని విద్యాసంస్థలు సాధిస్తూ నేడు ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్డ్ 2025 ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్స్ సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులకు శుభాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ స్వామి ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి చంద్రమోహన్ డైరెక్టర్లు తాడగోని రాజు, రమేష్ మురళీధర్ , సురేష్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో రెవెన్యూ సదస్సు

*భీమదేవరపల్లి జూన్ 3 ప్రభాతవార్త:*

భీమదేవరపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు అధికారులు నిర్వహించారు. మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారత్ చట్టం లో భాగంగా రెవెన్యూ సదస్సు లో భీమదేవరపల్లి గ్రామానికి సంబంధించిన భూ సమస్యలైన విరాసత్, మిస్సింగ్ సర్వే, సాదా బై నామ, సంబంధిత భూ సమస్యలపై అర్జీదారుల ద్వారా 60 దరఖాస్తులు అందాయని ఎమ్మార్వో రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సూర్యం నాయక్, సీనియర్ అసిస్టెంట్ శ్రీమన్నా నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి తదితర రెవెన్యూ సిబ్బంది అర్జీదారులు పాల్గొన్నారు






# విత్తన విక్రయాలపై నిఘా...


**నకిలీ విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.**

**రమేష్ నాయక్, సిఐ ,టాస్క్ ఫోర్స్.నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు..;;**

**విత్తన ఎంపికలో రైతు జాగ్రత్తగా ఉండాలన్న వ్యవసాయ శాఖ అధికారులు.**

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

కల్తీ, నకిలీ మొక్కజొన్న విత్తనాల సాగుతూ నష్టపోయిన ఘటనలను పతాక స్థాయిలో బాహ్య ప్రపంచానికి చాటిన ప్రభాతవార్త జిల్లాలో మరో ముందడుగు వేసింది. కల్తీ, నకిలీ విత్తనాలతో మరే రైతు నష్టపోకూడదని క్షేత్రస్థాయిలో అధికారులను అప్రమత్తం చేస్తోంది. ప్రభాత వార్తలో నకిలీ విత్తన దందాపై వచ్చిన వార్త కథనాలు రాష్ట్రస్థాయిలో సంచలం సృష్టించిన సంగతి పాఠకులకు విధితమే...ఈ క్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికార యంత్రాంగం ఆదేశాలతో ములుగు జిల్లాలో నకిలీ కల్తీ విత్తనాల కట్టడికి అధికారులు కల్తీ కేటుగాళ్ల భరతం పడుతున్నారు. క్షేత్రస్థాయిలో జిల్లాలో విత్తనాల విక్రయదారుల షాపులను జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ములుగు టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ నాయక్, పస్రా ఎస్ఐ కమలాకర్,వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విత్తనాల విక్రయదారుల దుకాణాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ బృందం మాట్లాడుతూవిత్తన ప్యాకెట్లపై ఎక్స్పైర్ డేటు, విత్తనాలు వాడవలసిన తేదీ చూసుకొని కొనాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారన్న విషయం తెలిపారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ములుగు జిల్లా పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆ అక్రమాలు అరికట్టడంలో భాగంగా వ్యవసాయశాఖ,టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి ములుగు పోలీస్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ బృందాలు రైతులను ఆర్థికంగా నష్టపరిచే నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో ఏమైనా కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. విత్తనాల విక్రయాలైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100 లేదా,దసరా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670086,పస్రా ఎస్ఐ 8712670085 సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



# జనగామ వార్త



## ప్రారంభమైన టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

*జనగామ టౌన్, జూన్ 3 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా మంగళవారంనుంచి పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న తెలిపారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని జనగామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచలో మంగళవారం జరిగిన తెలుగు పరీక్షలో 51మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరుకాగా, 48మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, మొత్తం 94.11శాతం హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీజీఇ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం విదేశీవిద్య ఉపకారవేతనాలకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూన్ 3 ప్రభాతవార్త :*

అల్పసంఖ్యాక వర్గాలవారు విదేశాలలో పైచదువుల నిమిత్తం ముఖ్యమంత్రి విదేశీవిద్యా పథకం క్రింద ఉపకార వేతనాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.విక్రమ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పై చదువుల నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లేవారు దీనికి అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనాలు క్రింద ఆర్థిక సహాయం కొరకు 20లక్షలు విమాన ప్రయాణ చార్జీలు 60వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల వయస్సు 35సంవత్సరంలకు మించరాదని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండాలని, ఆధార్కార్డుతో పాటు కమ్యూనిటీ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు వెబ్సైటును సందర్శించాలని, చివరి తేదీగా జూన్ 30గా పేర్కొన్నారు. దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసుకుని రెండు సెట్స్ దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాల్సిందిగా తెలియజేశారు. ఇతర వివరములకు 9951933034, 9059679793 లకు సంప్రదించాలన్నారు.

## హరీష్‌రావు జన్మదినం సందర్భంగా మెగావైద్యశిబిరం

*రఘునాథపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :*

మాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో కందుకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఉచిత వైద్యశిబిరం, మెడికల్ క్యాంపును కందుకూరి ప్రభాకర్‌తోపాటు మాజీ సర్పంచ్ గవ్వాని విజయనాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండె జోసెఫ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగ మందులు పంపిణీ చేశారు. అలాగే మోకాళ్ళ నొప్పులకు, నడుము నొప్పులు, దగ్గు, దమ్ము. జ్వరం, నడుము నొప్పి, ఆయాసం, తలనొప్పి, ఆకలి లేకపోవడం. సర్ది. దురద, చిన్నపిల్లలకి, రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. రక్త పరీక్షలు, ఎక్స్రే, స్కానింగ్లు, మెదడు, మోకాళ్ళకు, నడుము, స్కానింగ్లు, ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి డాక్టర్ పర్యవేక్షణలో ఎంపిక చేసి ఆసుపత్రికి రమణి డాక్టర్ల క్యాంప్ బృందం తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును రాష్ట్ర నాయకులు ఒక్క నాగరాజు, గద్దల నర్సింగరావు, జిల్లా నాయకులు కొమ్ము రాజు, బొల్లం సంపత్ పర్యవేక్షించి నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నానాజీ, మాజీ ఎంపీటీసీ ప్రభుదాస్, పీఏసీఎస్ డైరెక్టర్ పసుల ఏలియా, జిల్లా నాయకులు తిరుమల్‌రెడ్డి, ప్యారపు రాములు, కడుదుల విష్ణు, సాంబరాజు రమేష్, శ్రీనివాస్, కడుదుల రాజు, మాజీ వార్డ్‌మెంబర్లు భాస్కర్, మనోజ్, శ్రీధర్, కొంగరి ఎల్లయ్య, చింతకింది నరసింహులు, గొంగళ్ళ ప్రవీణ్, కందుకూరి రాజు, కృపానందం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్-బీజేపీ దొంగలపార్టీ.. కాంగ్రెస్‌తో అంశాలవారి పోరాటం

### - ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

*నర్మెట, జూన్ 3 ప్రభాతవార్త:*

బిజెపి బిఆర్ఎస్ దొంగల పార్టీ అని, కాంగ్రెస్తో అంశాల వారి పోరాటం ఉంటుందని కొత్త గూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ జిల్లా నాల్గవ మహాసభలను ఉద్దేశించి నర్మెట మండలకేంద్రంలోని వినాయక గార్డెన్లో జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.




మండలకేంద్రానికి హాజరైన ఆయనకు పార్టీశ్రేణులు స్వాగతంపలికి ర్యాలీగా సభ ప్రాంగణానికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ బీజేపీలను దుయ్యబట్టారు. ఉన్నత వర్గాలకు ఊడిగం చేస్తూ మతం పేరుతో దేశంలో చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీ అని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ కెసిఆర్‌తో రాలేదని సకలజనుల సమ్మెతో ప్రొఫెసర్ జయశంకర్ ప్రొఫెసర్ కోదండరాం పోరాటం 1200మంది బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ వచ్చిందని కుటుంబ పాలనతో లక్షలకోట్లు ఆస్తులు కూడబెట్టుకున్న కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలను నిండా ముంచిందన్నారు. కాంగ్రెస్‌లోకి వెళితే ఇండ్లు వస్తాయని లబ్ధి పొందవచ్చని ప్రజలు అనుకోవద్దని పేదలు ఇంకా నిరుపేదలు గానే ఉన్నారని, కాంగ్రెస్ ఎంతమంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందో తెలుపాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై ఆపార్టీతో అంశాల వారీగా పోరాటం చేస్తామన్నారు. రంగులతో పుట్టిన జెండా కాదని శ్రమజీవుల రక్తంతో తడిచిన ఎరుపెక్కిన ఎర్రజెండా పేదల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి సిపిఐ మలుపు లేని పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాతూరి సుగుణమ్మ ఆది సాయన్న సోమయ్య, యాదగిరి, ఆకుల శ్రీనివాస్, పాతూరి రమేష్, జీడి ఎల్లయ్య, జువారి రమేష్, భువనగిరి కుమారస్వామి, మోతి శ్రీశైలం, పాతూరి ప్రశాంత్, సముద్రాల రాజు, గుగులోతు సఖి, చామకూర యాకీ, నీలం కనకయ్య పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్లమంజూరు పత్రాల పంపిణీ

*పాలకుర్తి, జూన్ 3 ప్రభాతవార్త:*

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతీపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదల జీవితాల్లో సుస్థిరత తీసుకురావడమే తమప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టంచేశారు. రెవెన్యూశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తంచేస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.



## భూ భారతి సద్వినియోగం చేసుకోండి

### - అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్

*నర్మెట, జూన్ 3 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. బొమ్మకూరులో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును



అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అధికారుల నుండి వివరాలు తెలుసుకోవడంతో పాటు రైతులతో మాట్లాడారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు. అనంతరం రైతుల నుండి వినతులు అందాయని తహసిల్దార్ వెంకట రామానుజాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె.యాదయ్య, ఎమ్మార్ఐ సింగారం, సాయిబాబా, జేఏలు బాలకృష్ణ, స్వాతి, రాజశ్రీ, సాయి, వెంకటేష్, ఆర్ఏడి కవిత, రైతులు తదితరులు పాల్గొన్నా

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాలు పంపిణీ

*నర్మెట, జూన్ 3 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పాలనలోని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ అన్నారు. కన్నె బోయిన గూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్‌తో కలిసి మంగళవారం ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఐదుగురు ఎస్సీలకు నలుగురు ఎస్టీలకు ఎనిమిది మంది బీసీలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ



అధ్యక్షుడు వేణుగోపాల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్, కొమురయ్య, రేణుక, కారోబార్ పిల్లి సిద్ధులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఐటిఐ శిక్షణ కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

*జనగామ, జూన్ 3 ప్రభాతవార్త :*

ఐటీఐ 2025-26, 27 మొదటి విడత ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఆలేరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బి.హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో వెబ్సైట్లో ఆన్లైన్లో అప్లోడ్ చేసుకోవాలన్నారు. అడ్మిషన్లు ఆన్లైన్ పద్ధతిన జరపబడతాయని తెలియజేశారు. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేదీ జూన్ 21గా పేర్కొన్నారు. ఇతర వివరములకు 9866843920ను సంప్రదించాలన్నారు.

## బోధనేతర ఉద్యోగ సంఘాలఎన్నికల నోటిఫికేషన్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాల ఎన్నికల నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ కట్ల మంగళవారం విడుదల చేశారు. ఓటింగ్ సీక్రెట్ బ్యాలెట్ రూపంలో ఉంటుందని, ఎన్నికలు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, 3జాయింట్ సెక్రటరీలు, ట్రెజరర్ పదవులకు ఉంటుందని, నామినేషన్ లు జూన్9, సాయంత్రం 5గంటల లోపు సబ్మిట్ చేయాలని, అదే రోజు నామినేషన్‌ల పరిశీలనతో పాటు అర్హతగల నామినేషన్‌ల డిసప్లే ఉంటుందని, 13జూన్ సాయంత్రం 5.00గంటల లోపు నామినేషన్‌ల ఉపసంహరణ, అదేరోజు సాయంత్రం 6.00 గంటలకు పోటిదారుల లిస్ట్ డిసప్లే జరుగుతుందని, వోటింగ్ జూన్ 20వ తేది (శుక్రవారం) ఉదయం 11.00 గంటల నుంచి 2.00గంటల మధ్య ఉంటుందని, జూన్ 21 (శనివారం) ఉదయం 11.00 గంటలకు లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుందని, ఎన్నికల కొరకు కొన్ని కేంద్రాలను ఎంపిక చేసినట్టు, ఎన్నిక అయిన అభ్యర్థులు 2సంవత్సరాలు పాటు కొనసాగుతారని తెలియచేస్తూ అయన ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఓబీసీ జిల్లా చైర్మన్ ఒర్సు తిరుపతి కౌన్సిలర్ ఒర్సు అంజలి అశోక్‌లు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అమవీరులను స్మరించుకుంటూ జోహార్‌పలికారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తూ ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 15వ డివిజన్లో 12మందికి, 4వ డివిజన్‌లో 9మందికి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రాజీవ్‌యువ వికాసం మంజూరు పత్రాలను



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘతన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అధ్యక్షులు ఒర్సు వెంకన్న, పరమేష్, ఒర్సు సాంబయ్య, శ్రీను, ధరావత్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ లీడర్ కార్యకర్తలు, 15వ వార్డు సభ్యులు 4వ వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## నర్సంపేట పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన దోని కీర్తన

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులుగా దోని కీర్తన చేరాలు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మెపా ఆధ్వర్యంలో మంగళవారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ నర్సంపేట పట్టణంలో సర్వాపురంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు ఏ పార్టీలో ఉన్నా మెపా సన్మానిస్తుందని, విద్య, ఉద్యోగ, సాధికారతలో ముదిరాజ్‌లు రాణించాలని అందుకు మెపా ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్, కీసరి వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి నర్సయ్య, ఎర్రబెల్లి మల్లయ్య, ఎర్రబెల్లి నాగరాజు, నూనె రంజిత్, మార్క, వినయ్, దండు కిరణ్, వరంగంటి విక్రమ్, గంగెరబోయిన నవీన్, పరికరాల సాయి, విక్రమ్‌లతో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఇవో కుర్ర సారయ్యను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి ప్రార్థసారది వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు త్వరగా పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేయాలని మౌళిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని ఎంఈవోలను భర్తీ చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు అందించాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సమితి సభ్యులు బానోతు వీరునాయక్, నాయకులు సాయిరాజ్, అరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుడికి తీవ్ర గాయాలు

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



రన్నింగ్‌లో ఉన్న బస్సు దిగుతుండగా ఓ ప్రయాణికుడి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం స్థానిక బస్టాండ్ ఆవరణంలో జరిగింది. చంద్రశేఖర్ అనే వ్యక్తి బస్సు దిగుతున్న క్రమంలో క్రిందపడటంతో బస్సు టైరుక్రింద కుడికాలు పడటంతో కాలు మడిమ నుజునుజ్జు అయింది. వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సహకారం

-పిసిసి సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కళ నెరవేరుతుందని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందస్తామని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 334 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదని అభివృద్ధిని మరిచి పరిపాలించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విడుతల వారిగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోవధ చేసే వారిని కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, జూన్ 3, ప్రభాతవార్త

బక్రీద్ పండుగ పేరుతో గోమాతను అక్రమ రవాణా చేసి గోవధ చేసేవారిని కఠినంగా శిక్షించాలని బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోమాత అక్రమ రవాణాతో పాటు గోవధ చేసే వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం బిజెపి నాయకులు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వినయ్‌గౌడ్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల పరిధిలో ఉన్నటువంటి రహదారులకు విశిష్ట భద్రతను ఏర్పాటు చేసి గోమాతలను రవాణా కాకుండా చూడాలని ఆయన పోలీసు అధికారులను కోరారు. గోమాత హత్యలు చేసే చట్టరీత్య నేరమని వారిపై సంబంధిత పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరించి కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, కోశాధికారి మురికి మనోహర్‌రావు, సీనియర్ నాయకులు వల్లె పర్వతాలు, కొండ్లె రమేష్, కొడగాని రమేష్, తిప్పారపు శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త




తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని ఎంఈవో కొర్ర సారయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టిఎస్‌యూటిఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలన్నారు. ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, రవాణాసౌకర్యంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలను ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం ద్వారా అందిపుచ్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సుజన్, ప్రసాద్‌రావు, కోశాధికారి ఎస్కే రావూఫ్, జిల్లా కార్యదర్శులు కేరవీందర్, గండు కరుణాకర్, కే.రమేష్, టిరేణుక, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలోనే చక్కని చదువులు

నల్లబెల్లి, జూన్ 3, ప్రభాతవార్త



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్కారు బడిలోనే చక్కని చదువులు నేర్పిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడుత రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన వసతులపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయుడు రాజేందర్ మాట్లాడుతూ అనుభవం, అంకితభావం, అర్హత గల ఉపాధ్యాయులచే పాఠ్యంశాలు బోధించబడుతాయని అది కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమవుతుందన్నారు. విద్యను కొనుక్కోవడం కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో విద్యార్థులకు సరైన పాఠ్యంశాలు బోధిస్తారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన బాధ్యతని గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం, వారానికి మూడు కోడిగుడ్లు తదితర సౌకర్యాలు కార్పొరేట్ స్థాయిలో కల్పించబడ్డాయని ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఈర్ల సుమలత, ఉపాధ్యాయులు పోరిక రవికుమార్, అంగన్వాడీ టీచర్ రజిత, ఆశా కార్యకర్త జ్యోష్న, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఊరటి నరేష్, గ్రామస్తులు లింగారెడ్డి, ముఖుందరెడ్డి, ప్రతాప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### ఎస్సై శ్రావణ్ కుమార్

### 8 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### కేసులు నమోదు

చిట్యాల, జూన్ 3 ప్రభాతవార్త:



మండలం నుండి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం అనుమతి పత్రాలు లేని 8 ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ల యజమాను లు, డ్రైవర్లను తాహ సిల్దారి ఎదుట బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఫైన్ చెల్లించిన అనంతరం ఇసుక ట్రాక్టర్లను వదిలివేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వా గు నుండి, అందుకు తండా, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన చాప్టర్లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు దాడులు జరిపి పట్టుకున్నట్లు చెప్పారు. అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ప్రతి ట్రాక్టర్ కు నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీచేశారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

### మండల వ్యవసాయ అధికారిని శ్రీజ

మల్హర్ రావు, జూన్ 3, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖినాణ్యమైన విత్తనం రైతన్న కు నేస్తంఖి లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో తయారు చేయబడిన వరి, పెసర విత్తనాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది. డబ్ల్యూజిఎల్ 962 (జూబిలి 962) రకం వరి విత్తనాలు 10 కేజీల బ్యాగ్ 50/ రూపాయలు అదే విధంగా ఏంజిజి385 ( లీబిబి385) పెసర విత్తనాలు 3 కేజీల బ్యాగ్ 50/ రూపాయల కు గాను ప్రతీ రెవిన్యూ గ్రామానికి రెండు వరి విత్తనాల బ్యాగ్ లు, పెసర విత్తనాలు ఒక బ్యాగ్ చొప్పున మండలం లోని 18 రెవిన్యూ గ్రామాలకు గాను 36 వరి విత్తనాల బ్యాగ్ లు,18 పెసర విత్తన బ్యాగ్ లు అందుబాటులో ఉన్నా విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీజ, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు పృథ్వి, శిరీష, అనూష, ఆయా గ్రామల రైతులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన భూభారతి సదస్సులు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

నల్లబెల్లి, జూన్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం మంగళవారం మండలంలోని అర్షనపల్లి, రాంపూర్ గ్రామాలలో తహసీల్దార్ ముప్పు కృష్ణ మొదటి రోజు ప్రారంభించారు. అనంతరం రెవిన్యూ సదస్సుల్లో ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు 146 దరఖాస్తులను అధికారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. రాంపూర్ గ్రామంలో 16 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. సాదాబైనామా, వారసత్వం, డిజిటల్ సంతకం పెండింగ్ లావని పట్టాల గురించి, తప్పిన సర్వే నెంబర్ల గురించి విస్తరణ, సవరణ, మొదలైన వాటి గురించి రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో భూ భారతి రెవెన్యూ సదస్సు

### పాల్గొన్న తహసిల్దార్ రవికుమార్

మల్హర్‌రావు, జూన్ 3, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం అవగాహన మరియు రెవెన్యూ సదస్సు మండల తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈనెల 3 నుండి 20వ తేదీ వరకు వివిధ వివిధ రెవెన్యూ గ్రామాల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న రైతు సోదరులు వినియోగించుకోవాలని తెలిపారు. మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తాడిచర్ల 268 మరియు దోమలమాదారం200 దరఖాస్తుల చొప్పున మొత్తం 468 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను తదుపరి విచారణ జరిపి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐటీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గంగపుత్రులు

### పలు సమస్యలపై వినతులు స్వీకరణ

కాళేశ్వరం, జూన్ 3,ప్రభాతవార్త



మహాదేపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన గంగపుత్రులు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు పలు సమస్యల గూర్చి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వారికి భరోసా కల్పించారు గత నెలలో 12 రోజులపాటు జరిగిన సరస్వతి పుష్కరాలలో బోటు నడుపుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్పీ లకు మంత్రి సూచించారు సరస్వతి పుష్కరాలు ఎలా జరిగాయి చిరు వ్యాపారుల వ్యాపారాలు లాభసాటిగా జరిగాయ అని గంగపుత్రులను అడిగి తెలుసుకున్నారు పుష్కరాలలో ఆటోల విషయం గూర్చి వారి దృష్టికి రాగానే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆటోలు నడిపించలని పోలీస్ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు ప్రభుత్వపరంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానని గంగపుత్రులకు మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు మాపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉపాధి కల్పించిన రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు గంగపుత్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, బోట చిన్నన్న, గోన పోషాలు, పిట్టల నాగన్న, ముంగి మహేష్, ముంగి శ్రీనివాస్, తునూరి సంతోష్, గోర దేవయ్య, పిట్టల రాజు, తునూరి శ్రీకాంత్, తునూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## భూభారతిని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతిని సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ యుగేందర్‌రెడ్డి డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి అన్నారు. మండలంలో అడవిరంగాపురం, మదిర మందపల్లి గ్రామాల్లో మంగళవారం భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. భూసమస్యలు ఉంటే తమ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ వినయ్‌రెడ్డి, ఆర్ఐ మల్లయ్య, రాజేశ్వర్‌రావు, ఆర్ఐ రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, సారంగం, రంజిత్, అనిత, నవ్య, రాజ్‌కుమార్, శరత్, మురళి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.




## నేడు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి, జూన్ 03, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో ప్రధాన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తౌటం ప్రభాకర్ తెలిపారు. పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర సమితి కార్యాలయంలో బుధవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ తరుణ్ రెడ్డి డాక్టర్ ప్రధాన్ డాక్టర్ లింగమూర్తి డాక్టర్ అనూష క్యాన్సర్ పై వివరించడం జరుగుతుందని వెల్లడించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సింగరేణి కార్మికులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

భూపాలపల్లి, జూన్ 03, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా కార్మికులకు మైన్స్ రెస్క్యూజ్ స్టేషన్ లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. ఆయా కాలనీలోని టి 2, సుభాష్ కాలనీ, 1000 క్వార్టర్స్, రామప్ప కాలనీలలోని 89 ఖాళీ క్వార్టర్లకు గాను 290 మంది ఉద్యోగులను ఈ కౌన్సిలింగ్ కి పిలవడం జరిగిందని, ఇందులో 70 మంది తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకోవడం జరిగిందని అలాగే ఇంకా 19 క్వార్టర్లు మిగిలిపోవడం జరిగిందని అధికార ప్రతినిధి గారు తెలియజేశారు. కౌన్సిలింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరిగిందని కమిటీ సభ్యులు తెలియబరిచారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న , డిజిఎం సివిల్ వి. రవి కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుండు రాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి.శ్రావణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ప్రణయ్ సాగర్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 3 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జెడ్పి మాజీ చైర్పర్సన్ గండ్ర జ్యోతిల జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, నాయకులు జంబుల తిరుపతి, బుర్ర శ్రీధర్ గౌడ్, చిలుముల రమణాచారి, దామెర రాజు, మర్రి నరేష్, క్యాతం రమేష్, తాటిపల్లి శ్రీనివాస్, మూసాపురి రవి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హరీష్‌రావు జన్మదిన వేడుకలు

ఖానాపురం, జూన్ 3, ప్రభాతవార్త



తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, బాలు, సొసైటి వైస్‌చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, బుదరావుపేట మాజీ సర్పంచ్ ప్రవీణ్, సొసైటి డైరెక్టర్ అశోక్, నాగార్జున్‌రెడ్డి, యాకుబ్‌పాషా, మాజీ ఎంపిటిసి పూలు, బిఆర్ఎస్ ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, రాజశేఖర్, రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

-ముఖ్యమంత్రి సలహాదారు

వేంనరేందర్‌రెడ్డి



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులకు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జూన్ 10వరకు ప్రొసిడింగ్ కాపిలు మంజూరు చేసి బెస్మెంట్ లెవల్ పూర్తిచేసిన అన్నింటికి డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక రిచ్ ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూపన్లజారీ చేయాలన్నారు. వానాకాల పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో తగినన్ని ఎరువులు సిద్ధంగా ఉంచుకోవాలని, కల్తీ ఎరువులను విక్రయిస్తే పిడియాక్టు నమోదు చేయాలన్నారు. రైతులు వరిధాన్యంతో పాటు హార్టికల్చర్ ఇతర వాణిజ్య ఉద్యానవన పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను రెండు,మూడు రోజుల్లో పూర్తిచేయాలన్నారు. పదోవతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో మహబూబాబాద్ జిల్లా నిలిచినందున జిల్లా విద్యాశాఖ యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో జెఎన్టీయు, మెడికల్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, హార్టికల్చర్ యూనివర్సిటీలకు కేటాయించిన స్థలాలను స్వాదీనపరిచి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. జిల్లాను విద్యాహబ్‌గా తీర్చిదిద్దాలన్నారు. మహబూబాబాద్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధంచేయాలని, పట్టణంలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఇండోర్‌స్టేడియం, బతుకమ్మఘాట్, ట్యాంక్‌బండ్, రోడ్డు విస్తరణ పనులు, స్మృతి వనం, ఇన్నర్‌రింగ్‌రోడ్, కూరగాయల మార్కెట్, గాంధీపార్క్ వినియోగంలోకి తీసుకరావాలన్నారు. జిల్లాలో బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా భూములను గుర్తించి సంరక్షించాలని, భవిష్యత్తులో ప్రజల సౌకర్యార్థం వాటిని వినియోగంలోకి తేవాలన్నారు. గత ధరణి పోర్టల్ ద్వారా భూసమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ప్రస్తుత భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. అధికారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, తీసుకోవాల్సిన ప్రణాళికలపై వివరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ సలహాదారులు, ప్రజాప్రతినిధులు తెలిపిన సూచనల ప్రకారం ఎలాంటి డివియేషన్ లేకుండా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, డిఎఫ్ఓ విశాల్, జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



## సిఐటియు ఆధ్వర్యంలోని పోరాటాలే ప్రభుత్వ ప్రకటనకు కారణం

మహబూబాబాద్ టౌన్,జూన్3,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు రిటైర్‌మెంటన బెనిఫిట్స్ టీచలర్లకు లక్ష నుండి 2లక్షలకు, హెల్పర్స్‌కు రూ.50వల నుండి లక్ష వరకు పెంచుతూ, 60సంవత్సరాల దాటిన వారికి వాలంటరీ రిటైర్మెంట్‌ను నిర్ణయిస్తూ పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 8ని విడుదల చేయడం సిఐటియు సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ చేసిన పోరాటాలే కారణమని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ, ధార స్నేహబిందులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని 2023సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 24రోజుల నిరవధిక సమ్మెతో పాటు 2024ఏప్రిల్ నుండి జూలై వరకు ఇదే డిమాండ్‌పై నిరంతరం పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలో రిలే నిరాహార దీక్షలు, కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, ఎమ్మెల్యే, మంత్రులకు వినతులు అందజేశామన్నారు. అసెంబ్లీ సీతాకాల సమావేశాల సందర్భంగా డిసెంబర్ 12న ఛలో హైద్రాబాద్ నిర్వహించడమే గాక మార్చి 17న జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జీవో నెంబర్ 8ను సవరించి 2024జూలై 1 నుండి రిటైర్మెంట్ అయిన 10వేల మంది అంగన్వాడిలకు వర్తింపజేయాలని కోరారు. ఇతర సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క హామి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించేందుకు అంగన్వాడిలంతా ఐక్యంగా ఉండాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్తు ప్రవేశాలు

మరిపెడ,జూన్3,ప్రభాతవార్త:



మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ విడుత దోస్తు ప్రవేశాలు ప్రారంభమైయ్యాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.జీవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం మరిపెడ గ్రామంలో కళాశాలలో చేరాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి విద్యార్థులను, తల్లిదండ్రులను కలసి కళాశాలలోని కోర్సుల వివరాలను, కళాశాల వసతులను వివరించినట్లు తెలిపారు. కళాశాలలో బిఎస్సి, బిజెడ్సి, బికాం కంప్యూటర్ తదితర గ్రూపులు ఉన్నాయన్నారు. ఇంటర్మీడియకెట్ ఉత్తీర్ణత సాదించిన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట అద్యాపక బృందం ఉన్నారు.

## ప్రారంభమైన భూభారతి రెవెన్యూ సదస్సులు

బయ్యారం,జూన్3,ప్రభాతవార్త:

మండలంలోని గురిమెళ్ల, వెంకటాపురం రెవెన్యూ గ్రామాల్లో భూభారతి చట్టంపై తహశీల్దారు నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పిర్యాదులు అందజేసినట్లు తెలిపారు. గ్రామం నుండి 42రైతులు సాదా బైనామా, వారసత్వం, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న ధరకాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రాలు కల్పించాలని ధరఖాస్తులు అందించినట్లు తెలిపారు. వెంకటాపురం గ్రామం నుండి 9ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సదస్సులో ఆర్.ఐ సందీప్, సిబ్బంది వెంకన్న, రైతులు పాల్గొన్నారు.




## నాణ్యమైన విత్తనాలు లాభసాటి వ్యవసాయానికి సోపానం

-కెవికె శాస్త్రవేత్త క్రాంతికుమార్

బయ్యారం,జూన్3,ప్రభాతవార్త:



పంటల సాగులో నాణ్యమైన విత్తనాలు లాభసాటి వ్యవసాయానికి సోపానాలని మల్యాల కెవికె శాస్త్రవేత్త క్రాంతికుమార్ అన్నారు. జయశంకర్ వ్యవసాయ వర్సిటీ వారు చేపట్టిన నాణ్యమైన విత్తనం - రైతన్నకు సోపానం అనే వినూత్న కార్యక్రమం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలోని ముగ్గురు రైతులకు మండల వ్యవసాయ అధికారి రాంజీతో కలసి సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ మంగళవారం చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త క్రాంతికుమార్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసిన తర్వాత ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరలకు విక్రయించాలన్నారు. ఈ పథకం ద్వారా రానున్న రెండు,మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాదించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా శిఖర చక్రప్రతిష్ట

-వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం శిఖర చక్రప్రతిష్ట, కుంభాబిషేక కార్యా క్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శినం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్ధప్రసాదాలు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించిన టిఎన్‌జీవోస్ అధ్యక్షుడు

మహబూబాబాద్ టౌన్,జూన్3,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టి.రాజేశ్వర్‌ను మంగళవారం తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ను బోకే, శాలువాతో సత్కరించారు. మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, చింతల శ్రీనివాస్, లింగాల కుమార్, కిషోర్‌కుమార్, సుధాకర్, శ్రీనివాస్, రాజు, వెంకటనర్సు, విజయ్, రుపావతి, స్వరూప, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,జూన్3,ప్రభాతవార్త:

కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జగన్నాథం భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌ల అమలుకు పూనుకుందన్నారు. కార్మికులకు శాపంగా మారిన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దుండి వీరన్న, రాజమౌళి, నాగన్న, మల్లయ్య, ధార స్నేహబిందు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్ టౌన్,(ప్రభాతవార్త):*
రాష్ట్ర ప్రభుత్వం భూభారతిపై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగారం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 3నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై రైతుల నుండి దరకాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9నుండి4వరకు రెవెన్యూ సదస్సులు న్విహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని ధరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని ధరకాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు వచ్చిన ధరఖాస్తు స్థితిగతులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి కురవి మండలం తిరుమలపురం, మొగిలిచెర్ల గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామ పంచాయతీ, రైతువేదిక తదితర ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లతో సదస్సులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# తొర్రూరు వార్త

## జాతీయ జెండాను అవనతం చేయడం మరచిన నాయకులు

*బయ్యారం,జూన్3,(ప్రభాతవార్త):*



మండలకేంద్రంలోని రామాలయ సమీపంలో ఇల్లందు- మహబూబాబాద్ జాతీయ ప్రధాన రహదారి పక్కనే ఇందిరాగాంధీ విగ్రహం వద్ద అధికార పార్టీ నాయకులు జూన్2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ తర్వాత సాయంత్రం జెండాను అవనతం చేయడం మరిచారు. మంగళవారం రోజు వరకు కూడా నాయకులు అటువైపు చూడకపోవడం కొసమెరుపు. అటుగా వెళ్తున్న ప్రజలు అధికారపార్టీ నాయకుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. జెండాను అవనతం చేయని నాయకులు అంతమాత్రానా ఎందుకు గుర వేయాల్సి వచ్చిందని ప్రజలు బహిరంగంగానే అధికారపార్టీ నాయకుల తీరుపై ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా నాయకులు జాతీయ జెండాను గౌరవించి అవనతం చేయాలని పలువురు కోరుతున్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

*తొర్రూరు,జూన్ 3,(ప్రభాతవార్త)*
ప్రభుత్వం అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు మంగళవారం తొర్రూరు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారికి తలదాచుకునే చోటు అని, ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంతో బతికే అవకాశం ఉందని పేర్కొన్నారు ఇది కేవలం పట్టా కాదు, పేదల భవిష్యత్తుకి బలమైన బునియాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తల దాచుకునే ఇంటి కోసం భూమిని, నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది, అని వివరించారు..పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఇన్నేళ్లుగా అద్దె ఇంట్లో జీవితం గడిపాం. ఇప్పుడు మా కుటుంబానికి ఓ గౌరవం వచ్చినట్లు ఉంది," అంటూ ఒక లబ్ధిదారుడు ఆనందంతో చెప్పారు..పట్టాల పంపిణీ అనంతరం, ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మండలంలో పథకాల అమలు, నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకినాడ హరి ప్రసాద్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ సోమరాజు శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, యూత్ నాయకులు ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారులు మండల అధికారులు లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి కేటాయించాలి

*తొర్రూరు జూన్ 03 (ప్రభాతవార్త):*



బీసీ కోటాలో మున్నూరు కాపు నుండి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్ అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మంత్రి వర్గ విస్తరణ కార్యక్రమంలో బీసీ కోటాలో మున్నూరు కాపు నుంచి ఆది శ్రీనివాస్ కి రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించాలని అన్నారు బలహీన వర్గాల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు కావున కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించి ప్రభుత్వ విప్ అయిన శ్రీనివాస్ కి మంత్రి పదవి కేటాయించాలని. కోరారు .ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఇద్దరికీ మంత్రులుగా అవకాశం వచ్చిందని బీసీ కోటాలో మరొకరికి అవకాశం కల్పించాలని కోరారు.ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి కేటాయించడం వల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని ఇంతకుముందు ఆలయ చైర్మన్ గా పనిచేసే వేములవాడ అభివృద్ధికి ఎంతగానో కృషి కృషి చేశారని గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ లు ఆది శ్రీనివాసరావు సేవలను గుర్తించి మంత్రి పదవి కేటాయించాలని కోరారు

## మండల కేంద్రంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

*ఇనుగుర్తి (ప్రభాతవార్త) జూన్ 3*



ఉద్యమ నేత మాజీ మంత్రి బిఆర్ఎస్ ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో వద్దిరాజు మెమోరియల్ పార్కులో రాజ్యసభ సభ్యులు ఎంపీ రవిచంద్ర,ఐపీఎస్ మాజీ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు,మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ జిల్లా మండల బిఆర్ఎస్ నాయకుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు

## ప్రతిభ అవార్డు అందుకున్న జతిన్

*చిన్నగూడూరు,జూన్3,(ప్రభాతవార్త):*



మండలకేంద్రానికి చెందిన పత్తిపాక సంగీత-నరేష్ దంపతుల కుమారుడు పత్తిపాక జతిన్ కీసరలోని బోగారంలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదొవ తరగతి వరకు చదివాడు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదొవ తరగతి ఫలితాల్లో 577 మార్కులు సాధించాడు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జతిన్‌ను ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ మేరకు బేగంపేటలోని ఐఎఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో మహాత్మజ్యోతిబాపూలే గురుకుల మాజీ కార్యదర్శి మల్లయ్య బట్టు చేత ఈ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా జతిన్‌ను పలువురు అభినందించారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

*చిన్నగూడూరు,జూన్3,(ప్రభాతవార్త):*



మండలంలోని ఉగ్గంపల్లి రైతువేదికలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయడానికి ప్రొఫెసర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన వివిధ రకాలైన విత్తనాలు డబ్ల్యూకెజి44, డబ్ల్యూజిఎల్ 1246,1355, పెసర ఎంజిజి 385లాంటి విత్తనాలను 15మంది రైతులకు అందజేశారు. వచ్చే సీజన్ నుండి మిగతా రైతులకు కూడా నాణ్యమైన విత్తనాలు అందించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు ఎన్.కిషోర్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామంలో అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ

**ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

*ఇనుగుర్తి (ప్రభాతవార్త) జూన్ 3*



అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీలతో పాటు అన్ని వర్గాలు ప్రజల సంక్షేమాన్ని అ బ ్ య ్ తి ని ఆకాంక్షి ంచిన గొప్ప సామాజిక విప్లవ కారుడు అంబేద్కర్ అని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కొనియాడారు రాజకీయాల కతీతంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ అధినేత వద్దిరాజు సోదరులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కిషన్ తమ సొంత పది లక్షల నిధులతో మండల కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోక్ సభ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు,ఎమ్మెల్యే మురళి నాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, బిఆర్ఎస్ నాయకులు ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి ఇనుగుర్తి దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది ప్రజల హర్షధ్వానాలు,జై భీమ్ నినాదాల మధ్య రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలని పరిమితం చేసి ఆ తర్వాత గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని అన్నారు. ఆయన ఆశయసాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలియజేశారు.

## డిఐజిను కలిసిన మాజీ ఎంపిపి

*గార్ల, జూన్3 (ప్రభాతవార్త):*
ఒడిస్సా రాష్ట్రం, కటక్ జిల్లా ఎస్పిగా విధులు నిర్వర్తించిన బానోత్ జుగల్ కిషోర్ ఐపిఎస్ డిఐజిగా పదోన్నతి పొందిన సందర్భంగా తన సొంత గ్రామం గార్లమండలం అంజనాపురం గ్రామంలోని సొంతనివాసంలో మాజీ ఎంపిపి, ముల్కనూరు మాజీ ఎంపిటిసి మాలోత్ వెంకట్‌లాల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డిఐజిగా పదోన్నతి పొందినందుకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యూత్‌వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సాయికుమార్, రాజేష్, మోతిలాల్, తదితరులు ఆయన వెంటున్నారు.

# పరేడ్ లో పారమిత పాఠశాల స్కౌట్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పారమిత విద్యార్థులు కవాతు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ముఖ్యమంత్రి చేత ప్రశంసలు పొందారని ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, కరీంనగర్ జిల్లాల నుండి 73 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొనగా అందులో పారమిత ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న చిగురు సమర్థ్, 10 వ తరగతి చదువుతున్న బోయినిపల్లి లక్ష్మీ గణేష్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు. కవాతు చేసిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర చిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి మొండయ్య, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజితలు అభినందించారు.



# రైతుల శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి ఆర్డీవో రమేష్ బాబు

శంకరపట్నం, ప్రభాతవార్త:

రైతుల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రమేష్ బాబు రైతులకు సూచించారు. శంకరపట్నం మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి సదస్సులో ముఖ్యఅతిథిగా ఆర్డిఓ రమేష్ బాబు హాజరై రైతులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు రైతులకు భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. భూ రికార్డులలో పేర్లు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్ బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేఖ నయాబ్ తహసీల్దార్ పార్థసారథి ఆర్ ఐ లు బాలకృష్ణ ప్రత్యూష సిబ్బంది అనిల్ ఇలియాజ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పున్నం కిరణ్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా పున్నం కిరణ్ కుమార్ (గంగిపల్లి పంచాయతీ కార్యదర్శి ) ని ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు మంగళవారం తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వరలక్ష్మీ, ఎంపీఓ కిరణ్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నుకున్నారు. మండల పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షుడు జె. రేవంత్ రెడ్డి,( మానకొండూర్), ఉపాధ్యక్షులు ఏ. పద్మలత (ముంజంపల్లి ), ప్రధాన కార్యదర్శిగా వేముల జయరాజ్, కోశాధికారిగా సుష్మిత( దేవంపల్లి), కార్యదర్శి ఆర్గనైజింగ్ సెక్రటరీ చవన్ లాల్( లక్ష్మీపూర్), ప్రచార కార్యదర్శి నాంపల్లి శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా జీవిత (లలితాపూర్), అనిత ( శ్రీనివాస్ నగర్) ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎన్నికయ్యారు. పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం సభ్యులు కె.ఆనంద్ (గట్టుదుద్దెనపల్లి), శిరీష (జగ్గయ్యపల్లి), అశోక్ (ఖాదర్ గూడెం), అనిత (వేగురుపల్లి) పంచాయతీ కార్యదర్శులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై సమిష్టి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వానికి, అనుసంధానకర్తలుగా ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన మండల పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కిరణ్ కుమార్ ను, పాలకవర్గాన్ని ఎంపీడీవో వరలక్ష్మీ, ఎంపీఓ కిరణ్ అభినందించారు.



# అర్హులైన పేదలకు ఇల్లు అందించడమే సర్కార్ లక్ష్యం..

భూ భారతి చట్టం దేశానికి ఆదర్శం..

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి..

మానకొండూర్,ప్రభాతవార్త :

అర్హులైన పేదలకు ఇళ్లు అందించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన పత్రాలను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి మాట్లాడుతూ.. మానకొండూర్ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 610 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని, ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పేదలకు గూడు కల్పించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే విమర్శించారు. పేదలపట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఎందుకు కట్టించి ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం సాగిస్తూ నిరుపేదల్లో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ఆర్ వో చట్టాన్ని నూతనంగా తీసుకురావడం జరిగిందని దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి వల్ల రైతులు, భూ యజమానులు లేని సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, అనేక రకాలుగా మోసాలకు గురయ్యారన్నారు. పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మేధోమథనం చేసి భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని వివరించారు. భూ భారతి వల్ల రైతులకు, భూ యజమానులకు మేలు జరుగుతుందే తప్ప భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. భూభారతితో అక్రమాలకు అవకాశం ఎంతమాత్రం లేదని, అధికారులెవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి దూలం దేవేంద్ర, కవిత, వందన, కొండ్ర సురేశ్,కొండ్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్ మదుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, గొల్లెన కొమురయ్య, బొల్ల మురళీధర్, నరేశ్ ,మహమూద్, అజహర్, లక్ష్మారెడ్డి, చిరంజీవి, .బాపు రావు, కనకం కుమార్, ఎడ్ల సత్య నారాయణ, మహేందర్, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, లక్ష్మారెడ్డి, రా, నాగెశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మండల పరిషత్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీటింగ్ ?

## యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక తీరుపై భగ్గుమన్న సిపిఐ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం లో యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ కాంగ్రేస్ పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సమక్షంలో అర్ధరాత్రి వరకు సమావేశం నిర్వహించి ఎంపిక చెయ్యడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఆరోపించారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రం లోని సిపిఐ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వీరు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చెయ్యలేదని, ఇందిరమ్మ కమిటీలు కూడా కాంగ్రేస్ పార్టీ నాయకులతోనే వేశారని, యువ వికాసం ఇంటర్వ్యూ లు అధికారిక కమిటీ వేయకుండా కేవలం అధికారులే ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మాజీ జడ్పీటీసీ అందె స్వామి మాట్లాడుతూ అర్హతలు ఉన్న వారిని కాకుండా కేవలం కాంగ్రేస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చారని, ఎంపీడీఓ కాంగ్రేస్ పార్టీ నాయకులు చెప్పినట్టుగా వింటున్నారని, ఎంపిక ప్రక్రియ పూర్తిగా నాయకుల చేతుల్లోకి పోయిందని, తాళం కొట్టడం ఎంపీడీఓ వంతు అయిందన్నారు. చిగురుమామిడి మండలం లో ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ఎంపిక పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిందని, ఇట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను త్వరలో కలవనున్నట్లు అందె స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందె చిన్న స్వామి, బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గోలి బాపురెడ్డి పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోసీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతి రాజ్, డిఆర్డీఓ, విద్యా, ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలను గురించి వివరించారు. వ్యాధి. ప్రబలిన తదుపరి చికిత్సలు చేయడం కంటే వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు చాలా ముఖ్యమని తెలిపారు. వానాకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు అన్ని.పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అన్ని వ్యాధులను అరికట్టవచ్చని ఇందుకు గాను ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరి డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేసి దోమలు ప్రభల కుండా అరికట్టాలని తెలిపారు. దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలు, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత అలాగే వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు, అంగన్వాడీ. కేంద్రాల చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు. ప్రబలిన గ్రామాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి సర్వే చేసి వైద్య సేవలు అందించి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాపిడ్ టీములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సురక్షి త మంచినీటి సరఫరా అత్యంత ముఖ్యమని ముందిగానే కుళాయిలు, మంచినీటి వైపు లైన్ల లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు ప్రతి 10 రోజులకు ఒకసారి పరిశుభ్రం చేయాలని, మంచినీటిని క్లోరిన్ వేయాలని తెలిపారు. డిఆర్డీఓ, మెప్మా అధికారులు మహిళా సంఘాల సమావేశాల్లో వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధులు ప్రబల కుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా నవీన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,జూన్3,ప్రభాతవార్త:



ఈ నెల 14న జిల్లాకోర్టులో తలపెట్టిన జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు తదితర కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజీ పడదల్చిన వారు సంబందిత పోలీస్‌స్టేషన్‌లో గాని, కోర్టులో గాని సంప్రదించి కేసులను రాజీ చేసుకొని ప్రశాంతమైన జివితాన్ని గడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా కోర్టు కార్యనిర్వహణ అధికారి క్రాంతికుమార్, డిఎస్పి తిరుపతిరావు, సైబర్ డిఎస్పి శ్రీనివాస్, సిఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో లాభసాటి వ్యవసాయం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్3,ప్రభాతవార్త:



నాణ్యమైన విత్తనాలతో లాభసాటి వ్యవసాయం సాగు చేయవచ్చని మల్యాల కెవికె కోఆర్డినేటర్ మాలతి అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఏడిఏ శ్రీనివాసరావుతో కలసి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను ఐదు మండలాల రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాల సాగును ఎంచుకోవడం వలన ఆర్థిక ప్రయోజనం పొందుతారన్నారు. రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి భూసారాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## కోట్లల్లో టోకరా పెట్టిన జ్యూయలరీషాప్ యజమాని

**-లబోదిబో మంటున్న బాధితులు**

**-ఆస్తులను విక్రయించి ఉడాయించిన వ్యాపారి**

**-న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

అమాయక ప్రజలను ఆసరా చేసుకొని కోట్లలో వసూలు చేసి పరారైన జ్యూయలరీ షాప్ యజమాని ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల జిల్లాకేంద్రంలోని ఓ బిల్డర్ ప్రజల నుండి డబ్బులు దండుకొని కోట్లలో అప్పులు చేసి పరారైన సంఘటన మరువకముందే జిల్లాలో మరో సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఓ జ్యూయలరీషాప్ యజమాని జ్యూయలరీ వ్యాపారం చేస్తూ బంగారు ఆభరణాల తయారికై ప్రజల వద్ద పెద్దమొత్తంలో అడ్వాన్స్‌లు తీసుకొని ఉడాయించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. బాధితులు లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సమాచారం. జిల్లాలోని గిరిజన ప్రజలు తమ కుమారులు, కుమార్తెల వివాహాలకు బంగారు ఆభరణాలకై పెద్దమొత్తంలో అడ్వాన్స్‌లు ఇచ్చామని బాధితులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. సదరు వ్యాపారి తన జ్యూయలరీ షాప్‌ను కూడా ఇటీవల మరో వ్యాపారికి విక్రయించినట్లు సమాచారం. బాధిత కుటుంబ సభ్యులు తమ ఇంట్లో శుభకార్యాలకు బంగారు ఆభరణాల తయారికై అడ్వాన్స్‌లు చెల్లించి మోసపోయామని సదరు వ్యాపారిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని బాధితులు అధికారులను వేడుకుంటున్నారు.



# భూ భారతి చట్టంతోనే భూ సమస్యల పరిష్కారం

**- రెవెన్యూసదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంవల్ల ప్రజల భూసమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి, లింగాల ఘనపూర్ మండలం నాగరాం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భూసమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇప్పటికే తొలివిడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండోవిడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.ఈసదస్సులో కలెక్టర్ భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్‌ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలాల తహసీల్దార్ లు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

